# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





2

తెలంగాణలో కుల గణన దేశానికే ఆదర్శం, చారిత్రాత్మకం: షర్మిల


కాకినాడ | సంపుటి:01 | సంచిక:30 | బుధవారం | ఫిబ్రవరి 05, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana


# అల్లా కరుణించినా..

-దర్గా స్థలాలు దోచుకున్నది సరిపోలేదా..

-భాయ్ కి బంధువైతే బోలెడు తప్పులు చేయొచ్చా..





-పురపాలకలో ఈ లొల్లిగాడిదే హవా ఉందా..

-కిరికిరి రెడ్డి హస్తం కూడా ఉందా..

-కమిషన్ ఇస్తే కట్టడాలు కట్టుకోవచ్చా..

-ఇంకెన్నాళ్లీ ఈ కమిషన్ ల పర్వం..

-టౌన్ ప్లానింగ్ లో తప్పులు జరుగుతున్నాయా...చేయిస్తున్నారా..

-అవినీతి అధికారులకు అగ్రతాంబులం అందుతుందా..

-అందుకే అడ్డగోలు నిర్మాణాలు చేస్తున్న పట్టించు కోరా..

-అడ్డంగా దోచుకుంటున్న ఆపే వారు లేరా...

# ఈ కబ్జాదారుడు

-వీటన్నిటికి అండగా ఉండేది ఆకార్పోరేటరేనా..

-కార్పొరేషన్ కు గండికొట్టేందుకు భాయి భాయి అంటున్నారా..

-గంధం దిద్దిన అవినీతి తిలకం అప్పుడే పోదా..

-ఆ కార్పొరేటర్ గుప్పిట్లో సిటీ ప్లానర్ ఉన్నాడా..

-తాయిలాలు ఇస్తే ఎన్ని తప్పులైనా ప్రోత్సహిస్తారా..

# కరుణ కావాలా?



-కూటమి ప్రభుత్వం ఉన్నా హవా వైసీపీదేనా..

-కమిషనర్ కామ్ గా ఉన్నాడా..కాంప్రమైజ్ అయ్యాడా..

-ఒవైపు లోకయూక్తా లో లొల్లి ఉన్నా...

ఈ సిల్లీ పనులు చూడరా...

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

దేవుడు వరమిచ్చిన పూజారి కరునించలేదన్న చందాన అక్కడ అల్లా దయతో హాయిగా అన్ని అనుమతులు తీసుకుని అద్భుతమైన నిర్మాణాలు చేసుకోవచ్చు.కానీ అక్కడ అనాదిగా స్థలాలను అక్రమించుకోవాలని చూస్తే అగ్రతాంబులం ఇచ్చి అక్కడే దేహశుద్ధి చేసి ఆపై అనేక ఫిర్యాదులిచ్చి అక్రమాలు జరుగుతున్నాయని బోర్డులు పెట్టిన కూడా ఆ భాయ్ ఈ భాయ్ మా బంధువంటూ అన్యాయాలకు

మిగతా 2లో





## అసెంబ్లీలో కమిటీలకు చైర్మన్ల నియామకం

2లో

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారు..

2లో

## సీఎం చంద్రబాబుకు తిరుగులేదు... అన్ని కార్యక్రమాలు విజయవంతం అవుతాయి





-ఇటీవల మాడుగుల నాగఫణిశర్మకు పద్మశ్రీ పురస్కారం

-సచివాలయంలో

చంద్రబాబును కలిసిన నాగఫణిశర్మ

-చంద్రబాబుకు ఆశీర్వచనాలు పలికిన అవధాని

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రముఖ అవధాని, సరస్వతీ ఉపాసకులు మాడుగుల నాగఫణి శర్మ 'పద్మశ్రీ' పురష్కారం పొందిన సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. చంద్రబాబుకు ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా నాగఫణి శర్మ మాట్లాడుతూ... చంద్రబాబు కీర్తి మరింత ఇనుమడిస్తుందని, ఆయన పాలనలో రాష్ట్రం సుభిక్షం అవుతుందని చెప్పారు. ప్రజల కోసం చేపట్టిన కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తాయని... ఆయన ఆలోచనలన్నీ కార్యరూపం దాల్చుతాయని అన్నారు. అమరావతి రాజధాని పూర్తై ప్రపంచంలో మేటి నగరం అవుతుందని, పోలవరం సహా అన్ని ప్రాజెక్టులు పూర్తై ప్రజలకు మేలు జరుగుతుందని నాగఫణి శర్మ అన్నారు.

మిగతా 2లో



## 10 ఏళ్లలో 25 కోట్ల మంది పేదరికాన్ని జయించారు: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ:వికసిత్ భారత్ తమ లక్ష్యమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 10 ఏళ్లలో 25 కోట్ల మంది పేదరికాన్ని జయించారని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రధాని మోదీ లోక్ సభలో మాట్లాడారు.

మిగతా 2లో

## త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం: మంత్రి గొట్టిపాటి రవికుమార్



-భీమవరంలో కూటమి నేతలతో భేటీ అయిన గొట్టిపాటి

-ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ

-ఎన్నికలను సీరియస్ గా తీసుకోవాలని పిలుపు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఎన్నికల హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని కూడా త్వరలోనే అమల్లోకి తెస్తామని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే మెగా డీఎస్సీని అమలు చేస్తామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పరీక్షలు నిర్వహించి జాయినింగ్ లెటర్స్ ఇస్తామని తెలిపారు.

మిగతా 2లో

# హిందూ శ్మశాన వాటికలో శవాల ఆత్మఘోష



ప్రజాభూమి ప్రతినిధి జి. కొండూరు

జి.కొండూరు మండలంలో ఏ గ్రామంలో చూసినా,శ్మశానవాటికలు చూడటానికి ఎంతో సుందరవనంగా ఉన్నాయి.కానీ మండల కేంద్రమైన జి.కొండూరు హిందూ శ్మశాన వాటిక మాత్రం ఎలాంటి మౌలిక వసతులు లేక,అగమాగోచరంగా వుందని శవాల ఆత్మఘోష వర్ణతీతంగా వుంది.గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలోను 7లక్షలకు శ్మశాన వాటికకు మౌలిక వసతులు ఎర్పాటు కు నిధులు మంజూరు అయ్యాయని, కానీ సకాలంలో పనులు చేపట్టాకపోవడం వలన నిధులు మురిగి పోయాయని,అలాగే ఈ మధ్య కాలంలో శ్మశాన వాటికకు వెళ్ళడానికి దారిలో రెండు పైపులను తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు ఇద్దరు పైపులు ఎర్పాటు చేయడం జరిగిందని ఆ పైపులను సైతం ప్రస్తుతం తొలిగించడం జరిగిందని,గ్రామస్తులు పలువురు ఆరోపిస్తున్నారు.అలాగే మండలంలో ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు వున్నప్పటికీ,అంగిట్లో అన్నీ ఉన్నా - అల్లుడి నోట్లో శని అనే సామెత లాగా, హిందూ శ్మశాన వాటిక వుందని గ్రామ ప్రజలు విస్మయం చెందుతున్నారు.శ్మశాన వాటికలో పూజారులు కర్మఖాండలు నిర్వహించుటకు సరైన వసతులు లేవని,అలాగే నాయిబ్రాహ్మణులు మృతుల కుటుంబాలకు బోడి గుండులు చేయుటకు మౌలిక వసతులు లేవని, పందులు, కుక్కలు శ్మశానవాటికలో స్వైర విహారం చేస్తున్నాయని, అలాగే కర్మ ఖాండలు సమయంలో పూజారి బెల్లం ముక్క మృతుల కుటుంబాలకు పెడితే,చెత్త చెదారం,పెంటల మధ్య తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని,గ్రామస్తులు పలువురు ఆరోపిస్తున్నారు.అలాగే శ్మశాన వాటికకు వెళ్ళాలంటే సరైన దారి లేక పలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందని,అలాగే శ్మశాన వాటికలో నీటి వసతి బోరు ఉన్న,ఆ బోరు సక్రమంగా పనిచేయక,ఒకవేళ పనిచేసిన నీరు రాక,నీరు వచ్చిన ఈగలు, చీమలతో ఆ వాటర్ రావడం జరుగుతుందని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

మిగతా 2లో







ప్రజాభూమి

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారు..

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రాష్ట్రంలో ఈ నెల 24 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టనున్న పూర్తి బడ్జెట్ కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి.ఈ క్రమంలో ఈ నెల 6న సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరగనుంది. బడ్జెట్ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలి.. అసెంబ్లీ పనిదినాలు, బడ్జెట్ సమర్పణ తేదీలను కేబినెట్ సమావేశంలో నిర్ణయించనున్నారు. ఈసారి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మూడు వారాలకు పైగా జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఎక్కువ రోజులు సమావేశాలు నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

## హిందూ శ్మశాన వాటికలో శవాల ఆత్మఘోష

మొదటిపేజీ తరువాయి
జి.కొండూరు లో హిందూ శ్మశాన వాటిక పులివాగు పక్కనే వుండటం వలన,వర్షాకాల సమయంలో వర్షాలు అధికంగా కురిసినప్పుడు పులివాగు విస్తృతంగా నీటితో ప్రవహిస్తుందని,ఆ సమయంలో హిందూ స్మశాన వాటికలో పాతిపెట్టిన శవాలు సైతం నీటి ఒరవడికి పైకి లేచిన సందర్భాలు వున్నాయని,అలాగే కట్టేలతో శవాలను దహనం చేస్తున్న సందర్భంలో సైతం నీటి ప్రవాహానికి శవాలు కొట్టుకుపోయిన సందర్భాలు గతంలో లేకపోలేదని,పలువురు గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. హిందూ స్మశాన వాటికలో నూతన గదులను నిర్మించి,నీటి వసతి కోసం బోరు పంపు నిర్వహించాలని,అలాగే శ్మశాన వాటికకు వెళ్ళేటందుకు దారిని ఏర్పాటు చేయాలని,అలాగే కరెంటు స్తంభాలను నిర్మించి విద్యుత్ సౌకర్యం ను,నెలకొల్పాలని,శ్మశాన వాటికకు ప్రహరీగోడలను నిర్వహించి,పులివాగు నీటి ప్రవాహానికి కోతకు గురి కాకుండా శ్మశాన వాటికను కాపాడాలని, పలువురు గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## అసెంబ్లీలో కమిటీలకు చైర్మన్ల నియామకం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ కమిటీలకు చైర్మన్లను స్పీకర్ అయ్యన్నపాత్రుడు నియమించారు. అసెంబ్లీ కమిటీలకు చైర్మన్లను అధికారికంగా ప్రకటిస్తూ స్పీకర్ నోటిఫికేషన్ జారీ చేశారు. పీఏసీ, పీయూసీ, అంచనాల కమిటీల చైర్మన్లను నియమిస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. ప్రభుత్వ లెక్కల సమితి(పీఏసీ) చైర్మన్ గా భీమవరం ఎమ్మెల్యే పులవర్తి రామాంజనేయులు, ప్రభుత్వ అంచనాల సమితి(ఈసీ) చైర్మన్‌గా మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ గా ఆము దాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌ను నియమించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన వ్యవస్థలో మూడు ఫైనాన్షియల్ కమిటీలైన ప్రభుత్వ లెక్కల సమితి(పబ్లిక్ అకౌంట్స్ కమిటీ-పీఏసీ), ప్రభుత్వ రంగం సంస్థల సమితీ(పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీ-పీయూసీ), అంచనాల సమితి(ఎస్టిమేట్స్ కమిటీ-ఈసీ)లకు రాష్ట్ర శాసన సభలోని 175 మంది సభ్యుల నుంచి తొమ్మిది మంది, రాష్ట్ర శాసన పరిషత్ 58 మంది సభ్యుల నుంచి ముగ్గురు చొప్పున ఆయా కమిటీలలో సభ్యులుగా ఎన్నికయ్యారు. మూడు ఫైనాన్స్ కమిటీలకు సంబంధించి చైర్మన్‌లను ప్రభుత్వం నియమించింది.
ఫైనాన్స్ కమిటీ చైర్మన్లు వీరే
1. ప్రభుత్వ లెక్కల సమితి(పీఏసీ) రామాంజనేయులు పులపర్తి
2.ప్రభుత్వ రంగ సంస్థల సమితి(పీయూసీ) కూన రవికుమార్
3.అంచనాల సమితి(ఈసీ) ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు

## 10 ఏళ్లలో 25 కోట్ల మంది పేదరికాన్ని జయించారు

మొదటిపేజీ తరువాయి
ఐదేళ్లలో 12 కోట్ల మందికి మంచినీటి వసతి కల్పించామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై విమర్శలు చేశారు. కొంత మంది నేతలు పేదలతో ఫోటో సెషన్ చేస్తున్నారని అన్నారు. వారు పార్లమెంటులో పేదలపై చర్చల్లో మాత్రం పాల్గొనరని ఆరోపించారు. తాము బూకటపు హామీలను ఇవ్వలేదన్నారు.“స్వచ్ఛ్ భారత్ లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. చెత్త నుంచి సంపదను సృష్టిస్తున్నాం. డిజిటల్ లావాదేవీలతో పారదర్శకత తీసుకొచ్చాం. ఇథనాల్ బ్లెండింగ్‌తో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుతాయి. మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చాం. ఆయుష్మాన్ భారత్ పథకంతో పేదలకు రూ.1.20 లక్షల కోట్లు ఆదా”.. ప్రధాని అన్నారు.ఆదాయపు పన్ను తగ్గించి మధ్యతరగతి ప్రజలను ఆదుకున్నాం. రూ. 12 లక్షల ఆదాయం వరకు పన్ను రాయితీ ఇచ్చాం. పేద, మధ్యతరగతి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాం. ఐదేళ్లలో 12 కోట్ల మందికి తాగునీటి వసతి కల్పించాం. 4 కోట్ల మంది పేదలకు గృహ వసతి కల్పించాం.రాజ్యాంగం అంటే మాకు ప్రాణం. రాజ్యాంగ విలువలను ప్రతిక్షణం గౌరవిస్తాం. కొన్ని పార్టీలు యువతను మోసం చేస్తున్నాయి. ఎన్నికల వేళ యువతకు ఎన్నో హామీలు ఇస్తున్నారు. డబ్బులతో ప్రలోభాలకు గురి చేస్తున్నారు. యువతకు వాళ్లు ఆపదగా మారారు. కానీ బీజేపీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంది. అందుకే హర్యానాలో మూడోసారి విజయం సాధించాం. మహారాష్ట్రలో ఘన విజయం సాధించాం... అని ప్రధాని మోదీ అన్నారు."గత ప్రభుత్వాలు గరీబీ హటావో అంటూ నినాదాలు మాత్రమే ఇచ్చాయి. మేం గత పదేళ్ల కాలంలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటికి తీసుకువచ్చాం. కొందరు నేతలు బంగ్లాలు కట్టుకోవడంపై దృష్టి సారించారు. మేం ప్రతి ఇంటికీ మంచి నీరు అందించడంపై దృష్టి సారించాం. దేశంలో పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు కట్టించాం. కొందరు నేతలు కేవలం పేదలతో ఫొటోలు దిగేందుకే ఉత్సాహం చూపిస్తుంటారు... పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతుంటే అదే నేతలు విసుగ్గా ముఖం పెడతారు. అప్పట్లో ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామాలకు 16 పైసలే చేరుతున్నాయని ఓ ప్రధాని వాపోయారు. గతంలో ఢిల్లీ నుంచి గల్లీ వరకు ఒకే ప్రభుత్వం ఉన్నప్పటికీ అదే పరిస్థితి! కానీ ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి చేరుతోంది. నగదు బదిలీ (డీబీటీ) ద్వారా నేరుగా ప్రజలకే సొమ్ము చేరుతోంది. ప్రజల సొమ్ము ప్రజల చేతికే అనేది మా నినాదం. డిజిటల్ టెక్నాలజీ ద్వారా పారదర్శకత పెంచాం. 10 కోట్ల నకిలీ బ్యాంకు ఖాతాలను గుర్తించి తొలగించాం. చమురులో ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేశాం.



## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయుత అందజేసిన వసంత టీం సభ్యులు

ప్రజాభూమి ప్రతినిధి,జి.కొండూరు
ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ స్ఫూర్తితో మృతుని కుటుంబానికి వసంత టీం సభ్యులు మంగళవారం ఆర్థిక చేయూత అందించారు.మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామానికి చెందిన పల్లపు పోశాలు అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు.

ఈ విషయం తెలుసుకున్న వసంత టీం సభ్యులు ఉదయం జి.కొండూరులో మృతుని నివాసానికి వెళ్లి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఆయన పవిత్రాత్మక శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఆయనకు నలుగురు కుమార్తెలు ఉన్నారు. షేక్ మీరావలి, బేతపూడి చిననరసయ్య, పజ్జూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకు తిరుగులేదు...

మొదటిపేజీ తరువాయి
ముఖ్యమంత్రిని ఈ మేరకు ఆయన ఆశీర్వదించారు. 'పద్మశ్రీ' వచ్చిన సందర్భంగా నాగఫణి శర్మను అమరావతికి ఆహ్వానించిన సీఎం చంద్రబాబు... ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నాగఫణి శర్మ మాట్లాడుతూ... దేశంలో సీఎం చంద్రబాబు వంటి ముందు చూపు ఉన్న నేత మరొకరు లేరని అన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రోత్సహించడంలో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు తీసుకున్న చర్యలను ఆయన కొనియాడారు.

చంద్రబాబు విజన్ వల్లనే హైదరాబాద్‌కు ఐటీ వచ్చిందని... ఆయన ముందు చూపు లక్షల మంది జీవితాల్లో వెలుగులు తెచ్చిందని అన్నారు. రాళ్లు, రప్పలతో నిండిన మాదాపూర్ ప్రాంతం భవిష్యత్‌లో ఎలా ఉండబోతుందో చంద్రబాబు 30 ఏళ్ల క్రితమే ఊహించారని నాగఫణి శర్మ అన్నారు. ఐటీ కంపెనీలతో ఆ ప్రాంత రూపురేఖలు మారిపోతాయని చంద్రబాబు చెప్పారని గుర్తుచేశారు.

ఈ ప్రాంతం అంతా ఐటీ కంపెనీలతో, ఐటీ ఉద్యోగులతో నిండిపోతుంది... దేశ, విదేశాలకు చెందిన ప్రజలు ఇక్కడికి వచ్చి పనిచేస్తారు... అలాంటి ఈ ప్రాంతంలో మన సంస్కృతి, సాంప్రదాయాలు వెల్లివిరియాలి... అవధాన ప్రక్రియ బతకాలి... ప్రజలందరికీ మన కీర్తి, మన భాష, మన ఆచారాలు తెలియాలని చంద్రబాబు ఆనాడే మాకు అవధాన సరస్వతీ పీఠం ఏర్పాటుకు స్థలం మంజూరు చేశారు అని నాగఫణి శర్మ వివరించారు. పెద్ద పెద్ద ఐటీ సంస్థల మధ్యలో మన తెలుగు సంస్కృతి ఉండాలని ఆయన చేసిన ఆలోచన వల్లనే నాడు అక్కడ అవధాన సరస్వతీ పీఠం ఏర్పాటు చేసినట్లు నాగఫణి శర్మ వెల్లడించారు.

## త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం: మంత్రి గొట్టిపాటి రవికుమార్

మొదటిపేజీ తరువాయి
భీమవరంలో కూటమి నేతలతో గొట్టిపాటి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై వారితో చర్చించారు. ఎన్నికలను ప్రతి ఒక్కరు సీరియస్ గా తీసుకోవాలని చెప్పారు.

సీఎం చంద్రబాబు నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు.

కూటమి ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని అన్నారు. ఎన్నికల ప్రచారానికి సోషల్ మీడియాను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. పట్టభద్రుల ఎన్నికలు అందరూ బాధ్యతగా తీసుకోవాలని చెప్పారు.

## అల్లా కరుణించినా... ఈ కబ్జాదారుడు కరుణ కావాలా?

మొదటిపేజీ తరువాయి
పాల్పడుతుంటే ఆడిగేనాదుడు కరువయ్యారు.అక్కడ ఏ నిర్మాణం జరిగిన అండగా ఉంటున్న కమిషన్ ల కిరికిరి రెడ్డి తో కార్పొరేషన్ కు భారిగా గండి కొడుతున్నా కన్నెత్తి చూసే అధికారులు కరువైన సంఘటనలు బెజవాడ కార్పొరేషన్ పరిధిలోని భవానిపురం డివిజన్ లో అధికంగా చోటుచేసుకోవడం అత్యంత జుగుస్పాకరం.అవినీతి అధికారులు అండదండలు అక్కడ ఉన్న స్థానికి కార్పొరేటర్ కీ రోల్ గా మారడం సిటి ప్లానర్ కార్యాలయంలో ఈ కార్పొరేటర్ హవ్వా కొనసాగడం తో అక్రమ కట్టడాలకు అడ్డు అదూపూ లేకుండా పోతుంది.ఏమిటా కమిషన్ ల పర్వం ఈ అక్రమ కట్టడాల కథ అని అంటే... ధనమే అన్నిటికీ మూలం.అయితే ఆ ధనం సంపాదించుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయి.కష్టపడి శ్రమించి ధనం కూడబెట్టుకోవడం అనేది అన్నిటికంటే ఉత్తమైన మార్గం. ప్రస్తుతం ఈ ఆధునిక సమాజంలో అహైకిక శుఖాలకు అలవాటు పడిన వ్యక్తులు అనతి కాలంలో నే అత్యంత ధనికులు గా చెలామణి అవ్వడానికి అక్రమ మార్గాలు ఎంచుకుంటున్నారు.ఇందులో ఈ అక్రమ మార్గానికి కూడా ఒక సర్టిఫికేట్ తో కూడిన హోదా తీసుకుంటున్నారు. అందుకే ఈ సమాజం ఇలా తయారవుతుందని భావించాలి. ముఖ్యంగా రాజకీయ నాయకులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం తప్పులున్న చోట తప్పులు లేనట్లు తమ జేబులు నింపుకుంటున్నారు.ఇలాంటి దుస్థితి బెజవాడ కార్పోరేషన్ లో భవానిపురం సర్కిల్ పరిధిలో అధికంగా చోటు చేసుకుంది.గడిచిన ఎన్నికల్లో ఫ్యాన్ హవ్వా కొనసాగి కనీసం రాజకీయ పరిజ్ఞానాన్ని లేని కేవలం ఆర్ధిక ప్రయోజనం కోసం అడ్డంగా సంపాదించుకోవడా నికి అలవాటు పడ్డ వారికి కార్పొరేటర్ల్ గా వరం పొందారు. వీరికి అండగా నాటి మంత్రి వెలంపల్లి శ్రీనివాస్ అండదండలు పుష్కలంగా ఉండేవి.ఇంకేముంది నిర్మాణం చేపట్టాలంటే నిర్మాణం బట్టి కనీసం రెండు లక్షల రూపాయలు అక్షరాల ఆ ఏరియా కార్పోరేటర్ కు ఇచ్చుకోవాలని అక్కడ ఉందట.ఇక్కడ ఇంకో బంఫర్ ఆఫర్ ఉంది.ఒక కార్పొరేటర్ అయితే కార్పోరేషన్ అనుమతులు కూడా ఇప్పిస్తాడు.. అనుమతుల్లో తేడా ఉన్నా ఆ విషయం బైటికి రాకుండా అటు అధికారులకు ఇటు ఇతరులకు ఆమ్యామ్యాలు ఇచ్చేస్తారు.ఈ సంస్కృతి అనాదిగా ఉన్నప్పటికీ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మరింత దారుణ పరిస్థితి కి చేరుకుందని చెప్పాలిఈ పరిస్థితి చివరికి ఎలా దాపురించదంటే టిపిఓ గంధం ప్రసాద్ అనే అధికారికి జీతం లేదు.విశాఖ, విజయవాడ కార్పోరేషన్లలో ఆయన వెలగబెట్టిన ఉద్యోగానికి విజిలెన్స్ విచారణ చేసి ఈ అధికారి చాలా మంచిగా అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించాడని నోటీసులు ఇస్తే అందుకు వివరణ ఇచ్చిన తాయిలాలు ఇచ్చిన సంతృప్తి చెందని అధికారులు జీతం ఆపేశారు.వైసీపీ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉదాసీనత మంచితనం ఎరగా చేసుకుని స్థానిక కార్పొరేటర్ లు మద్దతుతో విశాఖ నుండి బెజవాడ కు బదిలీ అయ్యాడు. ఈ బదిలీతో పాటు ఎల్పీసీ లేకపోయినా వడ్డించే వాడు మన వాడు అయితే బంతిలో ఎక్కడ కూర్చున్న అన్నీ వస్తాయి అన్న చందానా బెజవాడ లో రావడం వస్తూనే రెడ్ కార్పెట్ వేశారు ఇక్కడి కొంతమంది అవినీతి అధికారులు, నీతి లేని కార్పోరేటర్ లు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎల్పీసీ లేకుంటే జీతం ఇవ్వరు.జీతం లేని అధికారికి ఉద్యోగ బాధ్యతలలో కార్యాలయం లో ఏదో చిన్న పాటి బాధ్యత అప్పగిస్తారు. ఇక్కడ అలా జరగలేదే ఈ బెజవాడ కార్పొరేసన్ లో ఏ టీపీఓ కు ఇవ్వని వార్డులు ఈ గడుసరి గంధం కే కేటాయించడం జరిగింది. ఇంకేముంది అనుకున్నట్లు ఇక్కడి కాసుల కోసం కట్టడాలు కు అనేక అడ్డంకులు సృష్టిస్తోన్న కార్పొరేటర్ లకు వరమై నిలిచాడు. నీకిది నాకిది అంటూ ఏ కట్టడం కట్టాలన్నా కాసులిచ్చుకో కట్టడాలు కట్టుకో అన్న కొత్త సూక్తిని అజెండా గా పెట్టుకుని ఇటు భార్గవ్ ,కిరికిరి రెడ్డి,వినిపించి కనిపించని వాయిస్ లు ,అసత్యం కు అండగా ఉండేవారిని అడ్డు పెట్టుకుని భారీ అవినీతికి అలవాటు పడ్డారు. ఒక నిర్మాణదారుడు ఒక కార్పొరేటర్ కాసుల కక్కుర్తి భరించలేక ఆత్మహత్య చేసుకోబోయిన సంఘటన కూడా గతం లో జరిగినట్లు అప్పట్లో వార్తలు బైటికి రాగ మహా తెలివైన కార్పొరేటర్ ఎదురుబ్యాంకులిచ్చి కామ్ చెసినట్లు తెలిసింది. భవాని పురం ఐరన్ యార్డ్ 43 వ డివిజన్లో చోటు చేసుకున్న అక్రమ నిర్మాణాలు చూస్తే గత టిపిఓ గందం ప్రసాద్ అవినీతి అట్టే బహిర్గతం అవుతుంది. ఇవన్నీ సిటీ ప్లానర్ కు ఆ ఏరియా కార్పొరేటర్ లకు తెలియకుండా జరిగాయా అంటే అబ్బే అదేమి లేదండి అన్ని నిజమేగా అంటున్నారు అక్కడి వారు. పట్టణ ప్రణా లిక లో ఉన్న ఉన్నతాధికారికి ఇక్కడ కార్పొరేటల దండుగా నిలబడటం తో కొత్తగా వచ్చిన అధికారి కొత్త నిర్మాణాలను పాత ఖాతాలో వేసి కొత్త సీసాలో పాత సారా అన్నట్లు చల్లగా జారుకుంటూ అక్కడి కార్పొరేటర్ కబంధ హస్తాల్లో ఉండిపోయారన్న వినికిడి వస్తుంది.ముఖ్యంగా దర్గా భూముల్లో దర్గాగా నిర్మాణాలు చేపట్టడం చేపట్టిన నిర్మాణానికి సంబంధించి అన్ని రకాల విషయాలు చూసుకోవడానికి ఒక గ్యాంగ్ ఉందనే సమాచారం వెలువడుతుంది. ఈ గ్యాంగ్ కు అడ్డాగా ఆ కిరికిరి కార్పొరేటర్ కూడా అండగా ఉంటూ ఆ డివిజన్ లో జరిగే అక్రమ నిర్మాణాలకు ఆయనే అందరికి ఆమ్యామ్య ఇస్తూ అన్ని చూసుకోవడం ఒకటి.ఈ బాయ్ కి ఈ కిరికిరి కార్పొరేటర్ కు అక్కడి నిర్మాణ దారులు దర్గా భూములు అయితే బాయ్ తో కలిసి, ఇతర నిర్మాణాలు అయితే ఈ కార్పొరేటర్ కబంధ హస్తాల్లో కట్టాల్సిందే నని అక్కడ తీర్మానం ఉన్నట్లు అక్కడి వారు వాపోతున్నారు.ఈ గ్యాంగ్ జోలికి వస్తే సోషియల్ మీడియాలో తప్పుగా తమకు తోచిన విదంగా ఆడవారు అన్న ఇంగిత జ్ఞానం లేకుండా అవాకులు చవాకులు పేలడం.అసత్యపు కూతలు కూయిస్తూ కుట్రలకు నిలయంగా మారడం పరిపాటిగా మారింది. కూటమి ఎమ్మెల్యే సుజనా చౌదరి ఉన్నా ఆయన చొరవ చూపకుండా ఉండటంతో వైసీపీ కార్పొరేటర్ అయినా కూటమిలో పట్టు ఉందంటూ అక్రమ కట్టడాలకు ఇంకా ఆజ్యం పోస్తూ అప్పనంగా దోచుకుంటున్నట్లు అనేక వాస్తవాలు వెలుగు చూస్తున్న శాసనసభ్యులు సూక్ష్మంగా ఎందుకు దృష్టి సారించలేక పోతున్నారో అర్థం కావడం లేదు.పట్టణ ప్రణాళిక విభాగం నిర్లక్ష్యం కారణం గా అక్రమ నిర్మాణాలు జరిగాయని లోకయిక్తా లోల్లి జరుగుతూ ఓ వైపు కమిషనర్ నే రోడ్డు కెక్కిచ్చే రచ్చ చేస్తున్న నేపద్యంలో మరికొంత మంది ఈ అక్రమ కట్టడాలపై విజిలెన్స్ ,ఏసీబీ అధికారులకు పిర్యాదులు కూడా ఇచ్చిన నేపథ్యంలో ఆయా నిర్మాణాలపై అంతర్గతంగా పరిశీలన జరుగుతున్న వదంతులు వినిపిస్తున్నా ఐఏఎస్ అధికారి అయిన కమిషనర్ ఎందుకు వీటిపై క్షుణ్ణంగా పరిశీలన చేసి పటిష్ఠమైన చర్యలు తీసుకోవడం లేదో అన్నది అర్థం కావడం లేదు. అయితే ఆయన అనేక విషయాల పై ద్యాస పెడుతున్నా ఈ అక్రమ నిర్మాణాలపై ఆయన్ని కూడా తప్పుదోవ పట్టిస్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి.అసలు వీటన్నింటికి మూల కారణమైన ప్లానింగ్ డిపార్ట్మెంట్ పూర్తిగా పక్కా ప్రణాళికలతో పక్క దోవ పట్టించే పనిలో ఉన్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. దీంతో పురపాలక శాఖలో అవినీతి తిమింగళాలు హాయిగా అక్రమ సంపాదన లో అరితేరి పోతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయాల పై పురపాలక శాఖ కమిషనర్ పూర్తిస్తాయి పర్యవేక్షణ చేస్తారా లేదా అన్నది చూడాలి.

## తెలంగాణలో కుల గణన దేశానికే ఆదర్శం, చారిత్రాత్మకం: షర్మిల

**-తెలంగాణ తరహాలో చంద్రబాబు కుల గణన చేయాలని డిమాండ్**
**-సుమారు 90 శాతం ప్రజలు బలహీన వర్గాలే ఉండటం విస్మయపరిచిందని వ్యాఖ్య**
**-ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇదే పరిస్థితి ఉంటుందని నమ్ముతున్నామన్న షర్మిల**

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణనపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ తరహాలోనే ఆంధ్రప్రదేశ్ లోనూ చంద్రబాబు ప్రభుత్వం కుల గణన చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ కుల గణన చారిత్రాత్మకమని ఆమె అభివర్ణించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఆమె ఒక ట్వీట్ చేశారు."తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శం. ఇది ఒక చారిత్రాత్మక ఘట్టం. ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచి. దేశ భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ గారి దూరదృష్టికి ఇదొక నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు, 17 శాతం ఎస్సీలు, 10 శాతం ఎస్టీలు, అంటే దాదాపు 90 శాతం వెనుకబడిన, బలహీన వర్గాల ప్రజలే ఉండటం విస్మయానికి గురిచేసింది" అని ఆమె పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లోనూ కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఆమె తెలిపారు. ఏపీలో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని భావిస్తున్నామని, మన రాష్ట్రంలో కూడా కులగణన చేపట్టాలని ఆమె కోరారు. ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్యను తేల్చాల్సి ఉందన్నారు.కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంతమంది ఉన్నారో లెక్కలు తీయాలన్నారు. మనం ఎంత మంది ఉన్నామో మనకంత దక్కాలి అన్నట్లుగా... రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగాలలో ఎవరి వాటా వారికి దక్కాలన్నారు. జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా, బీజేపీ దత్తపుత్రుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆ సర్వే వివరాలు తొక్కి పెట్టారని ఆమె ఆరోపించారు. సర్వే వివరాలు బయటకు రాకుండా జాగ్రత్తపడ్డారని, బీజేపీ డైరెక్షన్‌లోనే సర్వే రిపోర్టు బయటకు పొక్కకుండా కుట్ర చేశారని ఆమె విమర్శించారు. దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే, రిజర్వేషన్ల రద్దుకు కుట్ర అని బీజేపీ తప్పుదారి పట్టిస్తోందన్నారు. ఇక్కడ చంద్రబాబు బీజేపీ ఉచ్చులో పడవద్దని, వెంటనే కులగణన చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

## సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు వివరాలు ఇవ్వలేదు!: అసెంబ్లీలో రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
కుల గణన సర్వేపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు సహా పలువురు బీఆర్ఎస్ నేతలు కుల గణన సర్వేలో పాల్గొనలేదని ఆయన విమర్శించారు.అసెంబ్లీలో సామాజిక, ఆర్థిక, కుల గణనపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ నేతలు సర్వేలో ఎందుకు పాల్గొనలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సర్వేలో పాల్గొనని వారికి ఈ సభలో మాట్లాడే అవకాశం ఇవ్వవద్దని సభాపతికి ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజాభూమి




## నామాల కాలువలో గోవింద భక్తులు పుణ్య స్నానాలు

ప్రజాభూమి, రామచంద్రపురం



శ్రీవారు స్నానం ఆచరించి నామాల ధరించిన కాలువ భక్తులతో గోవింద నామస్మరణతో మారుమ్రోగింది . రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని అనేకమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి గోవింద నామాలు పలికారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలంలోని నడవలూరు నెన్నూరు పంచాయతీల మధ్య ఉన్న శ్రీవారు స్నానం చేసి నామాలు ధరించిన నామాల కాలువలో మంగళవారం రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని పరిసర ప్రాంతాల నుండి అనేకమంది భక్తులు వచ్చి నామాల కాలువలో పుణ్యస్నానాలు ఆచరించి నామాలు ధరించారు. అనంతరం కాలువ గట్టుపైన ఆదివారం లభ్యమైన శ్రీవారి పాదాలు ప్రక్కన శ్రీవారి చిత్రపటాన్ని ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలను పలువురు భక్తులు అందించారు. శ్రీవారు స్నానం చేసి నామాలు ధరించిన కలియుగం కాలంలో పుణ్యస్నానాలు చేయడం ద్వారా సకల పాపాలు తొలుగి స్వామివారి అనుగ్రహం ఉంటుందని భక్తుల విశ్వాసం

## శ్రీనాగాలమ్మదేవాలయంలో విశేష పూజలు..!

ప్రజా భూమి,చంద్రగిరి:



చంద్రగిరి బైపాస్ రోడ్డులో రథసప్తమిని పురస్కరించుకుని, శ్రీనాగాలమ్మ అమ్మవారి ఆలయ మూలవిరాట్ విగ్రహములకు, శివలింగమునకు అభిషేకములు నిర్వహిండం జరిగింది. చంద్రగిరి, కొత్తపేట, జమండ్ల వీధికి చెందిన మట్టిరెడ్డి వెంకట రెడ్డి దంపతులు ఉభయదారులుగా పాల్గొని అమ్మవారికి పంచలోహములతో తయారుచేసిన తొడుగులను అమ్మవారి మూల విరాట్ జోడు నాగులు విగ్రహములకు ఈ మరియు శివలింగమునకు నాగపడగ మరియు దారాపాత్రఅలంకరించారు. ఆలయ అర్చకులు శివ రామ శర్మ పూజ కార్యక్రమాలునిర్వహించారు. అనంతరంఉభయ దాతలకు ఆలయ మర్యాదలతో ఆలయ అధ్యక్షులు సక్కూరు ముని గంగి రెడ్డి మరియు ఆలయ సంఘ సభ్యులు ఒంటి శివ శంకర్ రెడ్డి , రాజులుగారి మనోహర్ రెడ్డి, అయ్యాపనేని రాజ శేఖర్ రెడ్డి, కొత్తపాటి కోటీశ్వర్ రెడ్డి , నరేంద్రతీర్థ ప్రసాదాలు ఇచ్చి సత్కరించారు. .సాయంత్రం 6:30 గంటలకు గురు స్వామి ఆధ్వర్యంలో భజనకార్యక్రమంనిర్వహించారు. భక్తులుఅమ్మవారిని దర్శించితీర్థప్రసాదములను స్వీకరించారు.

## శ్రీ శక్తి పీఠం లో శ్రీ సూర్య భగవాన్ కి విశేష పూజలు

ప్రజా భూమి ,రామచంద్రపురం



రామచంద్రపురం మండలం రాయల చెరువు దగ్గర ఉన్న శ్రీ శక్తి పీఠంలో శుక్రవారం శ్రీ రాజశ్యామలా దేవి నవరాత్రులలో ఆరవ రోజు మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి దివ్య సమక్షంలో దేవికి పంచామృత అభిషేకం ఘనంగా నిర్వహించారు. తదుపరి శ్రీ రాజశ్యామలా దేవికి పసుపు – కుంకుమ లతో అలంకరణ మరియు విశేష హెూమం చేశారు. స్త్రీ మూర్తులకు సువాసినీ పూజ నిర్వహించారు. రథసప్తమి సందర్భముగా శ్రీ సూర్య భగవానునికి అభిషేకము, విశిష్ట పూజశ్రీ సూర్యభగవానుని ప్రీతిగా, సమస్తవిధ బాధ నివారణ కొరకు, దీర్ఘకాలిక వ్యాధి నివారణకు, మానసిక ప్రశాంతత, సంపూర్ణ ఆరోగ్యం కొరకు శ్రీ మార్తాండ భైరవ హెూమము మరియు అరుణ పారాయణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయానికి వచ్చిన భక్తులకు స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేసి , అన్నదాన వితరణ చేశారు

## ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న మతలబు ఏమిటి?

### నాలుగు నెలలు కావస్తున్నా రికార్డ్స్ అప్ప చెప్పనిబదిలీ అయిన అధికారులు

ప్రజాభూమి ముద్దనూరు




స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరుగుతున్న మతల ఏమిటి? నాలుగు నెలలు కావస్తున్నా బదిలీ అయిన అధికారులు బాధ్యతలు చేపట్టిన అధికారులకు ఇంకా రికార్డ్స్ అప్ప చెప్పకపోవడానికి కారణం ఏమిటి అని ప్రజల్లో చర్చ మొదలైంది. ఇన్ని నెలలు కావస్తున్నా సంబంధిత యం.బుక్కులు, రికార్డ్స్ విధులు నిర్వహిస్తున్న అధికారులకు రికార్డ్స్ అప్ప చెప్పకుంటే పాలనా వ్యవస్థకుంటూ బడే అవకాశం ఉంది కదా! 23- 24 సంవత్సరానికి గాను ఆడిట్ కూడా జరగలేదని తెలిసింది. ఇలా పాలన వ్యవస్థ స్తంభించిపోతే రాబోవు ఆర్థిక సంవత్సరానికి నిధులు కూడా మంజూరయ్యే అవకాశం లేదని కొందరు అధికారులు భావిస్తున్నారు. రికార్డ్స్ అప్ప చెప్పని విషయాన్ని ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఎంపీడీవో ముకుందా రెడ్డి జిల్లా అధికారుల దృష్టికి అధికారికంగా తెలిపినట్టు సమాచారం. అలాగే గత కొన్ని నెలల క్రితం పంచాయతీలలో వేసిన టెంట్ హౌస్ బిల్లులు కూడా టెంట్ హౌస్ యజమానికి ఇవ్వకుండా బదిలీ అయినవి అధికారులు కాలయాపన చేశారని తెలిసింది. రికార్డ్స్ ను సక్రమంగా జిల్లాస్థాయిలో మంతనాలు జరుగుతున్నట్లు సమాచారం. అయితే నాలుగు నెలలుగా రికార్డ్స్ అప్ప చెప్పకుంటే కార్యాలయంలో పాలన వ్యవస్థ కొంటుపడే అవకాశం ఉంది కదా ఇంత నిర్లక్ష్యం అయితే ఎలా అని సమాచారం తెలిసిన వ్యక్తులు చర్చించుకుంటున్నారు.

## రభి శనగ పంట లో పంట కోత ప్రయోగాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి

ప్రజా భూమి ముద్దనూరు



మండల పరిధిలోని నల్లబల్ల గ్రామంలో మంగళవారం వ్యవసాయ అధికారి కృష్ణారెడ్డి రవి సీజన్లో వేసిన సెనగ పంట కోత ప్రయోగాన్ని పరిశీలించారు. అంతకు ముందుగా నల్లబల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోతకు సిద్ధంగా ఉన్న శనగ పంట ను పరిశీలించి తదుపరి ఎంపిక చేసిన రైతు గుగ్గుల్ల సుబ్బమ్మ పొలములో పంట కోత ప్రయోగాన్ని రైతుల సమక్షంలో ఎంపిక చేసిన ప్లాట్ లో 5ఐ5 మీటర్ల దూరంలో పరిశీలించి కోత కోయించి, నూర్పిడి చేసి దిగుబడులను అంచనా వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్సు కంపెనీ సిబ్బంది సుధాకర్ ఆర్ యస్ కె సిబ్బంది యస్.వెంకట రమణ, యన్.రామ సుంధర్ రెడ్డి, గ్రామ రైతులు గుగ్గుల్ల రఘునాథ రెడ్డి,గుగ్గుల్ల,కొండారెడ్డి,నాగేశ్వర రెడ్డి, తదితర రైతులు గ్రామ నౌకర్ సుధాకర్ పాల్గొన్నారు.

## కడుపు నొప్పి తో బాధపడుతూ విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

కడుపు నొప్పి తో బాధపడుతూ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నది. రూరల్ పోలీసులు తెలిపిన సమాచారం మేరకు.... నంగనూరుపల్లె గ్రామానికి చెందిన కీర్తిశేషులు మేకల వెంకటసుబ్బయ్య, మేకల లావణ్య ల కుమార్తె మేకల వైష్ణవి (19) చాపాడు మండలంలోని ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ రెండవ సంవత్సరం చదువుతుంది. గత కొన్ని రోజుల నుండి వైష్ణవికి నెలసరి సమయంలో కడుపు నొప్పితో బాధపడుతుండేదని, ఈ క్రమంలోనే మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తల్లి మేకల లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

## రెవెన్యూ సదస్సుల ద్వారా ౯౬ శాతం అర్జీలను పరిష్కరించాం

- ప్రజల భూ హక్కుకు భరోసా కల్పించేలా సమస్యలకు శాశ్వత పరిష్కారం
- తక్షణమే పరిష్కారం కాని సమస్యలను ప్రత్యేక ప్రణాళికతో పరిష్కారానికి కృషి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



జిల్లాలో 33 రోజుల పాటు జరిగిన రెవెన్యూ సదస్సుల్లో మొత్తం 3,111 పిటిషన్లు రాగా 3,015 అర్జీల పరిష్కారం (96 శాతం) పూర్తయిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.మంగళవారం సీసీఎల్ఏ జి.జయలక్ష్మి అన్ని జిల్లాల కలెక్టర్లతో రెవెన్యూ సదస్సుల పిటిషన్ల పరిష్కారం, పీజీఆర్ఎస్-రెవెన్యూ అర్జీల పరిష్కార పురోగతి తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులతో కలిసి హాజరయ్యారు. జిల్లాలో అర్జీల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ అర్జీ అందుకున్నప్పుడే క్షుణ్ణంగా పరిశీలించి.. సంబంధిత క్షేత్రస్థాయి అధికారులతో నేరుగా లేదా వర్చువల్‌గా మాట్లాడి తగిన సూచనలు ఇవ్వడంతో పాటు వివిధ శాఖల అధికారుల పటిష్ట సమన్వయం, సమర్థవంతమైన ఆడిటింగ్ వంటి చర్యలు అర్జీల పరిష్కారంలో జిల్లాను మెరుగైన స్థానంలో నిలుపుతున్నట్లు వివరించారు. నోడల్ అధికారులు కూడా ఎప్పటికప్పుడు అర్జీల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టిసారి స్తున్నట్లు తెలిపారు. రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్వోఆర్)కు సంబంధించి 105 అర్జీలు నమోదు కాగా ఇప్పటికే 102 అర్జీలను పరిష్కరించినట్లు వెల్లడించారు. అదేవిధంగా రీసర్వేకు సంబంధించి 148 గ్రీవెన్స్‌కు గాను 137 అర్జీల పరిష్కారం పూర్తయినట్లు తెలిపారు. ప్రభుత్వ భూముల అసైన్‌మెంట్‌కు సంబంధించి 8 గ్రీవెన్సులు రిజిస్టర్ కాగా ఏడింటిని పరిష్కరించామన్నారు. ఇంటి స్థలాల అసైన్‌మెంట్‌కు సంబంధించి 272 గ్రీవెన్సులు రిజిస్టర్ కాగా 269 అర్జీలను పరిష్కరించినట్లు వివరించారు. 22ఏలో చేర్చడం లేదా తొలగించడానికి సంబంధించి 105 పిటిషన్లు రాగా 102 పిటిషన్లను పరిష్కరించినట్లు తెలిపారు. మిగిలిన వాటి పరిష్కారంలో ఉన్న అడ్డంకులను తొలగించి, వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు కృషిచేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వివరించారు. సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, గ్రామ,వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్, కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు

### పాల్గొన్న టిటిడి బోర్డు మెంబర్ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు

ప్రజా భూమి జగ్గంపేట



జగతికి వెలుగులు పంచే దినకరుడి పండుగ రథసప్తమి అంగరంగ వైభవంగా తిరుమలలో జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు మెంబర్ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి లక్ష్మీదేవి హాజరై స్వామివారిని దర్శించుకుని సప్త వాహనాలను కనులారా తిరిగించారు. రథసప్తమి వేడుకలు కనులపండువగా సాగుతున్నాయి. ఇవాళ సప్త వాహనాలపై శ్రీవారు భక్తులను అనుగ్రహిస్తున్నారు. ఇందులో భాగంగా తొలుత సూర్యప్రభ వాహనంపై తిరుమాడవీధుల్లో మలయప్ప స్వామిని ఊరేగించారు.ప్రత్యేక ఏర్పాట్లు చేసిన టీటీడీ : అంతకుముందు టీటీడీ అధికారులు వాయువ్య దిశలో సూర్యప్రభ వాహనాన్ని నిలిపి సూర్య కిరణాలు తాకిన వెంటనే వాహన సేవలను ప్రారంభించారు. తిరుమలేశుడ్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. చలి, ఎండ, వర్షానికి ఇబ్బంది లేకుండా గ్యాలరీల్లో జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశారు. 130 గ్యాలరీల్లో ప్రత్యేకంగా ఫుడ్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. భక్తులకు నిరంతరాయంగా టీ, కాఫీ, పాలు, మజ్జిగ, మంచినీరు, సాంబారన్నం, పెరుగన్నం, పులిహెూర, పొంగలి అందిస్తున్నారు . గ్యాలరీల్లోకి చేరుకోలేక బయట ఉన్నవారి కోసం ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. మాడవీధుల్లోని గ్యాలరీల్లో సౌకర్యాల పర్యవేక్షణకు సీనియర్ అధికారులకు విధులు కేటాయించారు.

## నాసిరకం ఇంటి నిర్మాణాలతో దిన దిన గండం గా గడుపుతున్న కొండరెడ్ల గిరిజనులు

**గుత్తేదారుపైచర్యలు తీసుకోవాలి.**
**నాసిరకమైన నిర్మాణాలు కొండరెడ్డి గిరిజనులకు శాపంగా మారాయి.**
**దినదిన గండంతో నిద్రలేని రాత్రులు గడపాలా?**

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





కొండరెడ్డి గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని నాసిరకంగా ఇంటి నిర్మాణాలు చేపట్టడంతో కొండరెడ్డి గిరిజనులు దినదిన గండంగా నిద్రలేని రాత్రుళ్లు గడపలాని, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల కమిటీ సభ్యులు తీవ్రంగా మండి పడ్డారు. మంగళవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల కమిటీ ఉమ్మిడివరంలోని రెడ్డిగుంపును సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం కొండరెడ్డి గిరిజనులకు నివాస స్లాబ్ బిల్డింగ్స్ నిర్మాణాలకు రెండు లక్షల డెబ్బై ఐదువేల నిధులు మంజూరు చేసింది. ఇక్కడ గుత్తేదారుడైన కాంట్రాక్టర్,13 ఇల్లు మంజూరైతే వాటిలో పది ఇల్లు కాంట్రాక్ట్ వర్క్ చేయడం జరిగిందన్నారు. ఇందులో ఎటువంటి నాణ్యత లేకుండా! మట్టితో కలిసినా ఇసుకను, కాంక్రీట్ లేకుండా నిర్మాణం చేయడంతో ఇంటి నిర్మాణాలు పగుళ్లు తేలాయని వారు ఆరోపించారు. అందేలా లక్ష్మి భర్త/ చంద్రయ్య రెడ్డి అనే వారి స్లాబ్ బిల్డింగ్ సెంట్రింగ్ కర్రలు ఉండగానే స్లాబు పగులు చెందడం జరిగిందని, ఇటువంటి కట్టడాల వల్ల ఆదివాసి కొండరెడ్లు దినదిన గండంతో నిద్ర లేకుండా గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఇటువంటి నిర్మాణాలకి పూనుకున్నటువంటి గుత్తేదారులు పైన వ్యక్తిపై ప్రభుత్వం క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల కమిటీ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు మండల అధ్యక్షులు పాయం లక్ష్మణరావు, ప్రచార కమిటీ సభ్యులు పొడియం రాజు, పాయం సుబ్బారావు, సోంది నాగేశ్వరావు, సోడి వెంకటరమణ మూర్తి, పాయం భాస్కర్, చిన్న పాటి సుబ్బారావు గ్రామస్తులు, నిర్మాణ వ్యక్తి వ్యక్తురాలు అందేలా లక్ష్మి, ముర్ల ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గోసంరక్షణ నిర్వహించిన కాకినాడ జిల్లా భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి

### రథసప్తమి సందర్భంగావేలాది మంది భక్తులకు ప్రసాదం, మజ్జిగ మంచినీళ్లు పంపిణీ

ప్రజా భూమి జగ్గంపేట





సేవరత్న అవార్డు గ్రహీత,భారతీయ ధర్మ పరిషత్ కాకినాడ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి గ ఆధ్వర్యంలో రథసప్తమి మహా పర్వదినం సందర్భంగాపెద్దాపురం పాండవుల మెట్ట పై వెలసియున్న శ్రీ సూర్యనారాయణ స్వామివారిఆలయం కొండ కింద నాగేంద్ర చౌదరి ఆధ్వర్యంలో గో సంరక్షణ కార్యక్రమం నిర్వహించారు. పులిహెూర మంచినీళ్లు మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ గోమాత ప్రాముఖ్యత తెలియజేస్తూ, గోవునుభారతీయులజాతీయ సంపద అని గోమాతను మనం అందరం కాపాడుకోవాలి, కేంద్ర ప్రభుత్వం తక్షణమే గోమాతరం జాతీయ జంతువుగా పరిగణిస్తూ సంపూర్ణ గోవధ నిషేధించాలి, అలాగే రాష్ట్ర ప్రభుత్వం గోవుని రాష్ట్ర జంతువుగా ప్రకటిస్తూ గో సంరక్షణకు రైతులకు గోశాలలకు కనీస వేతనం కల్పించాలి, తిరుమల తిరుపతి దేవస్థానం జిల్లాల వారీగా గోశాలు ఏర్పాటు చేసి గోశాలల నుంచి వచ్చిన స్వచ్ఛమైన ఆవు నేతితో శ్రీవారికి లడ్డు ప్రసాదం నైవేద్యంగా సమర్పించాలని టీటీడీ పాలకమండలిని కోరారు, ఈ కార్యక్రమంలో భారతీయ ధర్మ పరిషత్ సభ్యులు సేవాదళాలు 200 మందికి పైగా పాల్గొన్నారు,
ఈ కార్యక్రమంలో ప్రసాద వితరణ లో పులిహెూర ప్రసాదం మజ్జిగ వాటర్ ప్యాకెట్ గుడికి వచ్చిన భక్తులకు బాటసారులకు 5000 మందికి పంపిణీ చేశామని తెలియజేశారు, హిందువులు అందరూ ధర్మమార్గంలో నడవాలి ధర్మం పాటించాలి గోవులను రక్షించాలి గోవులను పోషించాలని నాగేంద్ర చౌదరి తెలియజేశారు.



## 41వ కాంటూరులో కలపాలంటూ కొన్ని గ్రామాల ప్రజల నిరసన

ప్రజా భూమి , వేలేరుపాడు





వెలేరుపాడు మండల తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన గ్రామసభకు భారీ ఎత్తున నిర్వాసితులు హాజరవడం జరిగింది,గత నెలలో జనవరి 3న పోలవరం నిర్వాసితులకు మండల వ్యాప్తంగా 1857 మందికి పరిహారం అందించడం జరిగింది, ఈ యొక్క పరిహారాల్లో ఇంకా చాలా మందికి పరిహారం అందించాల్సి ఉన్నా వివిధ కారణాల చేత ఆగిపోవడం నిర్వాసితులకు తల భారంగా మారింది, దీన్ని సులభతరం చేయడానికి ప్రభుత్వం కోటరామచంద్రపురం ఐ టీ డి ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించడం జరిగింది, పి వో మాట్లాడుతూ నిర్వాసితులకు అన్నీ విధాలుగా న్యాయం చేస్తా అని చెప్పడం జరిగింది, మరియు మండల వ్యాప్తంగా 1980 వినతులు వచ్చాయని తహసీల్దార్ ఒక ప్రకటనలో చెప్పారు, మమ్మల్ని కూడా 41 వ కాంటూరు లో కలపాలంటూ యర్రబోరు, సుద్దగుంపు, పూచిరాల, నడిమిగోమ్ము కాలనీ, చాగరపల్లి, శివకాశిపురం మొదలైన గ్రామాల నిర్వాసితులు పెద్దయత్తున హాజరయ్యి నిరసన వ్యక్తం చేయడం జరిగింది, ప్రభుత్వం మారిన తరువాత కాంటూరు లెక్కలు ఏమి ఉండవు అని, 2022 గోదావరి వరదలు సంభవించినప్పుడు చంద్రబాబు పర్యటనకు వెలేరుపాడు వచ్చినపుడు నిర్వాసితులకు హామీ ఇచ్చారని,ఆ హామిని నెరవేర్చాలని నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేశారు,పి ఓ వచ్చేవరకు మేము ఇక్కడే బైట ఇస్తాము అని చెప్పడంతో,వచ్చిన పి ఓ 45 కాంటూరు గురించి మాకు ఏమి చెప్పలేదని ప్రస్తుతానికి 41 కాంటూరు నిర్వాసితులకు పెండింగ్ ఉన్న సమస్యలను తీరుస్తాం అని చెప్పడం తో కొంత గందరగోళంలో నిర్వాసితులు ఉండి పోయారు, మీరు కూడా వినతులు ఇస్తే తీసుకుంటాము అని చెప్పడంతో నిర్వాసితులు శాంతించారు, అలాగే 2017లో 18 సంవత్సరాలకు అటు ఇటు గా ఒక రెండు రోజులు తగ్గిన వారిని కూడా దరఖాస్తు చేసుకోమన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో పి ఓ కే, రాములు నాయక్, తహసీల్దార్ డీవీ, సత్యనారాయణ,యమ్ పిడి వో శ్రీహరి,ఆర్ ఐ భుజంగరావు, వి ఆర్ వోలు సంగీతరావు, వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## జింక్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలి

### రావికంపాడు ఉన్నత పాఠశాల యందు కేన్సర్ పై అవగాహనా కార్యక్రమం

ప్రజా భూమి, కామవరపుకోట



కలుషితమైన ఆహారం పైన అవగాహన కలిగి ఉండటమే కాకుండా జింక్ ఫుడ్స్ దూరంగా ఉండాలని జిల్లా స్కౌట్స్ అండ్ ట్రైనింగ్ మేనేజర్ బిరుదు గడ్డ నాగేశ్వరావు అన్నారు.ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడు నందు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా శిక్షణాధికారి బిరుదుగడ్డ నాగేశ్వరరావు వారి నిర్వహణలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కార్యక్రమమునందు ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు , మరియు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ప్రసాద్ వారు మాట్లాడుతూ సాధ్యమైనంతవరకు ఆహార పదార్థాలు కలుషితం కానటువంటివి తీసుకోవాలని, ఆర్గానిక్ పంటలు పండించాలని,సాఫ్ట్ డ్రింక్స్ తీసుకోవడం మానివేయాలని, కూరగాయలు, పండ్లు, ఉప్పు నీటితో శుభ్రంగా కడగాలనీ,జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలని నివారణ మార్గాలే కేన్సర్ రాకుండా ఉండటానికి మంచి మార్గమని తెలిపియున్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు,సతీష్ కుమార్, ప్రసాద్, నల్లమోతుల సత్యనారాయణ, నాగేశ్వరరావు పల్లాలు, రమేష్, మురళీ, బాలాచలం,దేవప్రియ, చైతన్య, విజయకుమారి, ప్రియాంక, సుజాత, శారద, జయశ్రీ, గీతాదేవి, రాజశ్రీ,బాలాజీ,రాధాకృష్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సూర్య భగవానుని ఆరాధనతో ఆరోగ్యం, ఐశ్వర్యం

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



సూర్య భగవానుని ఆరాధనతో ఆరోగ్యం, ఐశ్వర్యం పొందగలమని విద్యా రోహిణి హైస్కూల్ ప్రిన్సిపాల్ కొండేపాటి రామకృష్ణ అన్నారు. రథసప్తమి పర్వదినం సందర్భంగా మంగళవారం విద్యా రోహిణి హై స్కూల్లో విద్యార్థులతో సూర్య నమస్కారాలను చేయించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ హిందూ ధర్మంలో ప్రతి పర్వదినానికి ఒక ప్రత్యేకత ఉంటుందని అన్నారు. అదేవిధంగా రథసప్తమి పర్వదినం నుండి వాతావరణంలోని ఉష్ణోగ్రతల్లో గణనీయమైన మార్పులు గమనించవచ్చున్నారు. ఆరోగ్యం భాస్కరాధిచ్ఛేత్ అని ఆరోగ్య ప్రదాతగా సూర్య భగవానుని చెప్తారని, ఈ మహా పర్వదినం రోజున సూర్య భగవానుని భక్తిశ్రద్ధలతో పూజించి, సూర్య నమస్కారాలను శ్రద్ధగా ఆచరిస్తే పూర్తి ఆరోగ్యాన్ని, ఐశ్వర్యాన్ని పొందవచ్చని అన్నారు. చిక్కుడు, జిల్లేడు, రేగుపత్రాల్లో సౌరశక్తి విశేషంగా నిక్షిప్తమై ఉంటుందని, ఆ కారణంగానే ఆయా పత్రాలను తల మీద ఉంచుకొని స్నానం చేసే సంప్రదాయాలను పాటిస్తారని వివరించారు. ఎన్నో ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్న సూర్య నమస్కారాలను ప్రతి ఒక్కరు నేర్చుకొని, ప్రతిరోజు అవలంబించాలని చెప్పారు.

## సిపిఎం పార్టీ రాష్ట్ర సభ్యులుగా ఎ. రవి, మొడియం నాగమణి.

ప్రజాభూమి, బుట్టాయగూడెం.





సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎ. రవి, మొడియం నాగమణి ఎన్నికైనట్లు సిపిఎం పార్టీ మండల కమిటీ పేర్కొంది. బుట్టాయగూడెంలో మంగళవారం పోలోజు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఇళ్ల స్థలాల పోరాట కమిటీ సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి మూడవ తేదీ వరకు నెల్లూరులో జరిగిన సిపిఎం పార్టీ మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యులుగా రవి, నాగమణి లను ఎన్నుకున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు మరియు నాగమణి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో సెంటు భూమి లేనినిరుపేద ఆదివాసి కుటుంబా%శ్రీబ% పెరుగుతున్నాయని అన్నారు. ఆదివాసీల చట్టాలపై అధికార పార్టీ నాయకులు దాడులు చేస్తున్నారని, 1/70 చట్టాన్ని సవరించాలని వాదన చేస్తున్నారని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి చట్టాల జోలికొస్తే ఊరుకునేది లేదని, ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ, అన్నపూర్ణ, ఇళ్ల స్థలాల పోరాట నాయకుడు కుంజా సత్యనారాయణ, సోయం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రేఖపల్లిలో క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం



రేఖపల్లిలోని పీ.హెచ్.సి వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా, మంగళవారం క్యాన్సర్ పై అవగాహన ర్యాలీనీ స్థానిక రేఖపల్లీ గ్రామంలో నిర్వహించారు. ప్రజల్లో క్యాన్సర్ పై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక ర్యాలీ నిర్వహించి, ఆసుపత్రి డాక్టర్స్ %ఙ% సామాజిక సేవా కార్యకర్తలు పాల్గొని క్యాన్సర్ నివారణ మరియు ప్రాముఖ్యతపై సందేశమిచ్చారు. "కాలం మించిన చికిత్స కంటే ముందస్తు జాగ్రత్త మెరుగైనది" అనే నినాదంతో నిర్వహించిన ఈ ర్యాలీ ప్రజల దృష్టిని ఆకర్షించింది. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్. ధనలక్ష్మి, డాక్టర్ అనీల్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమం తప్పని వైద్య పరీక్షలు, మానవశరీరంలో వచ్చే మార్పులను గమనించడం వంటి విషయాలపై ప్రజలకు నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, సెర్వికల్ క్యాన్సర్ వంటి వ్యాధుల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్. యన్ భద్రకాళి, హెచ్.వి పున్నమ్మ, సి.హెచ్.వో లు పవన్, సురేష్, పోచమ్మ, మంగ, అనుష, హెచ్.ఏ శ్రీనివాస్, రామారావు, సత్యనారాయణ, ఎ. యన్.యం చంద్రమ్మ మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబాలకు జె కె సి ట్రస్ట్ ఇంటి నిర్మాణ సామాగ్రి వితరణ

ప్రజాభూమి, వి.ఆర్ పురం




యటపాక మండలంలోని నల్లకుంట గ్రామానికి చెందిన ఉయిక ఇరమయ్య, తెల్లం రాములమ్మ ఇద్దరు ఇల్లు అగ్నిప్రమాదానికి గురై కలిపోవటంతో కట్టుబట్టలతో బాధితులు రోడ్డున పడ్డారు. అదేవిధంగా ఇదే తరహాలో గన్నవరం గ్రామానికి చెందిన కారం రవి ఇల్లు కూడా అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయింది. ఈ విషయాన్ని గ్రామస్తులు జేకేసి ట్రస్ట్ ఛైర్మెన్, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్ దృష్టికి తీసుకు వెళ్ళారు. ఆయన వెంటనే స్పందించి మంగళవారం బాధిత కుటుంబాల వద్దకు నేరుగా వెళ్లి, వారిని పరామర్శించి, ఒక్కో ఇంటి నిర్మాణానికి కావలసిన సిమెంట్ రేకులు, ఇనుప పైపులను అందజేశారు. ప్రకృతి విపత్తులు వరదలు అగ్ని ప్రమాదాలు జరిగి కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతింటున్న



నేపథ్యంలో తనకు తోచింది బాధిత కుటుంబాలకు అందిస్తున్నానని ఎవ్వరు కూడా తీర్చలేని నష్టం వాటిల్లందని కాలి బుడిదైపోయిన ఇంటి నిర్మాణం సామాగ్రితో పాటు నిత్యవసర వంట సామాగ్రి బట్టలు మంచాలు వంటివి కాలిపోవడంతో వారి బాధ వర్ణనాతీతమన్నారు. గ్రామంలో పురుషులు అందరూ మంచి అలవాటులతో కుటుంబాలను పోషించుకోవాలని మద్యం జోలికు పోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వరరావు, ఎన్ సూర్యనారాయణ చౌదరి, మాజీ ఎంపీటీసీ, కణితి మధు,శివ కనకరాజు సర్పంచ్ గౌరీ దేవి పేట, తెల్లం జంపన్న, కొమరం నాగేశ్వరరావు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు న్యాయం చేయాలని ధర్నా :కాంటూర్ల పేరుతో నిర్వాసితులను మోసం చేయవద్దు

**మండలాన్ని యూనిట్ గా తీసుకొని పరిహారాలు ఇచ్చి పునరావాసాలకు తరలించండి**

**నిర్వాసితులకు సంఘీభావం తెలిపిన అఖిలపక్ష నాయకులు**

ప్రజా భూమి, వేలేరుపాడు





పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులుగా మారే ప్రజలకు సంపూర్ణ న్యాయం జరగాలని మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితులు భారీ ఎత్తున ఆందోళనలకు దిగగా అఖిలపక్ష నాయకులు వారికి అండగా నిలిచి ధర్నా కార్యక్రమాన్ని గంట పైగా కొనసాగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గోదావరి వరదలకు ప్రతి ఏటా ముంపునకు గురై పంటలు నష్టపోయి, గృహాలను కోల్పోయి అన్ని విధాల నష్టపోతున్న నిర్వాసిత ప్రజలకు పరిహారాలు ఇచ్చి పునరావాసాలకు తరలించాలి తప్ప, కాంటూర్ల పేరుతో కొందరికి అన్యాయం చేయటం సమంజసం కాదని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఆర్ అండ్ ఆర్ పరిహారాలు ఇచ్చిన గ్రామాలలో ఎంతోమందికి నాన్ రెసిడెన్షియల్ పేరుతో పరిహారాలు ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇదేవిధంగా గృహలాష్టపరిహారాలలో సైతం ఎంతో అన్యాయం జరిగిందని ,మరి ఎంతోమందికి పరిహారాలు సైతం నేటికీ అందలేదని పేర్కొన్నారు. ఈ విషయాలపై సంబంధిత ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని అర్హులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఐటిడిఏపీఓ రాములు నాయక్ కు అందజేశారు. నిర్వాసితు ప్రజలకు అన్ని రకాల పరిహారాలు ఇచ్చి ఆదుకోగలమని పిఓ హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ ప్రజా పందా, వైసిపి, కాంగ్రెస్ తదితర పార్టీల నాయకులు ఎంత పాల్గొన్నారు.

## సంపన్నులు, కార్పొరేట్ శక్తులకు మేలు చేసే కేంద్ర బడ్జెట్

**సామాన్యులు, రైతు-కూలీ, కౌలు రైతులకు ప్రయోజనం చేకూరని బడ్జెట్**

**ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర బడ్జెట్లో తీరని అన్యాయం**

**టీ.ప్రకాష్ , యు.గనిరాజు - ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు**

ప్రజా భూమి ప్రతినిధి,జంగారెడ్డిగూడెం




వికసిత్ భారత్ –2047 లక్ష్యమంటూ కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 –26 బడ్జెట్ (50,65,345 కోట్లు) సంపన్నులకు, కార్పొరేట్ శక్తులకు మేలు చేసేదే తప్ప, సామాన్య లకు, రైతు కూలీలకు, కౌలు రైతులకు ఏం ప్రయో జనం లేదని అఖిల భారత రైతు–కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్ష , కార్యదర్శులు టి.ప్రకాష్, యు.గనిరాజు ఒక ప్రకటనలో విమర్శిం చారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో మరోసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆశలను అడియాసలు చేసింది. విభజన హామీలను పక్కనపెట్టి, రాష్ట్రానికి మొండి చేయి చూపించింది. విశాఖ రైల్వే జోన్, ఎన్ఐటి, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటీ, ఐఐఎస్ఈఆర్, గిరిజన యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీ, దుగ్గరాజుపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ స్టీల్ ప్లాంట్, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, రాజధాని నిర్మాణానికి నిధుల ప్రస్తావనే లేదు. నిధులు కేటాయించకుండా ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం చేసింది. దేశంలో నూటికి 70 శాతం మంది ఆధారపడి జీవిస్తున్న వ్యవసారంగానికి కేవలం 2.51 శాతం (1,71,437 కోట్లు) కేటాయించి చేతులు దులుపుకున్నది. ఎరువుల సబ్సిడీలో 3,412 కోట్లకు కోత విధించింది. వ్యవసాయ కూలీల, కౌలు రైతుల గురించి బడ్జెట్లో కనీస ప్రస్తావనే లేకుండా పోయింది. అంతేకాకుండా పంటలకు గిట్టుబాటు ధరలు, కనీస మద్దతు ధరలు సంబంధించి బడ్జెట్లో జాడే లేదు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 2020–21 బడ్జెట్లో 1,11,170.86 కోట్లు కేటాయిస్తే నేటి బడ్జెట్లో 86 వేల కోట్లు మాత్రమే కేటాయించడం గ్రామీణ ప్రజల ఉపాధి పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తేటతెల్లం అవుతున్నది. విద్య, వైద్య రంగాలకు సైతం అరాకొర నిధులే కేటాయించారని వారు తెలిపారు. ఆదాయపన్ను పరిమితిని 12 లక్షలకు పెంచడం మినహాయించి, సామాన్యులకు ఒరిగిందేమీ లేదు. ఇది అంకెల గారడి బడ్జెట్ మాత్రమేనని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు ఈ బడ్జెట్లో 5,396 కోట్లు కేటాయిస్తే నిర్వాసితుల పరిహారం, పునరావాసం గురించి కనీస ప్రస్తావనే లేదు. ప్రభుత్వ రంగ సంస్థల్లోని 47 వేల కోట్లు విలువ చేసే వాటాలను ప్రైవేటు, కార్పొరేట్ శక్తులకు విక్రయించాలని నిర్ణయించింది. భారత బీమా రంగంలోకి 100% ఎఫ్డిఐలను అనుమతిస్తున్నది. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను మరింత వేగవంతం చేయడానికి కేంద్రం ముందుకెళ్తున్నది. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాస్తున్నది. పేదలు, యువత, రైతులు , మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యమంటూనే బడ్జెట్లో మాత్రం వారికి మొండి చేయి చూపారు. కార్పొరేట్లకు మాత్రమే ప్రయోజనం చేకూరే బడ్జెట్ ఇదని వారు విమర్శించారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని, ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి విభజన హామీల అమలుకు తగిన నిధులు కేటాయించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రత్తిపాడు టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ అవగాహన సదస్సు

**ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి పార్టీ తరపున వీరభద్ర రాజశేఖర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి...**

**ప్రత్తిపాడు నియోజకవర్గ పరిశీలకుడు గొంప కృష్ణ విజ్ఞప్తి.**

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు






ప్రత్తిపాడు టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సుకు నియోజవర్గ పరిశీలకులు గొంప కృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యి ప్రసంగిస్తూ ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కూటమి పార్టీల నుండి పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం ను భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ పరిశీలకులు కృష్ణ కోరారు. కూటమి ప్రభుత్వము అధికారం చేపట్టాక రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆహ్వానం మేరకు ఎందరో పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూస్తున్నారని, రాష్ట్రం లో పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తున్నారని అన్నారు.మేధావి వర్గమైన గ్రాడ్యుయేట్ లు అందరూ రాజశేఖర%శీ% కి మద్దతు తెలపాలని అన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎన్డీఏ శ్రేణులుపాల్గొన్నారు.

## రథసప్తమి సందర్భంగా సూర్య నమస్కారాలు ఆసనాలు వేస్తున్న ఏలేశ్వరం యోగ టీం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం.



మండల కేంద్రమైన ఏలేశ్వరంలో మంగళవారం రథసప్తమి సందర్భంగా యోగా గురువు ఆప్కో ప్రసాద్ ఆధ్వర్యంలో యోగా టీమ్ సూర్య నమస్కారాలు ఆసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువు ఆప్కో ప్రసాద్ మాట్లాడుతూ యోగా చేయడం వల్ల ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం సమకూర్తుందన్నారు. ప్రతినిత్యం సూర్య నమస్కారాలు చేస్తూ ఆసనాలు వేస్తుంటే ఎటువంటి రోగాలు దరి చేరమని ఆయన వ్యాఖ్యానించారు. చిన్నప్పటినుండి సూర్య నమస్కారాలతో పాటుగా యోగాసనాలు వేయడం అలవర్చుకుంటే భావితరాల్లో మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఆరో తరగతి వయసు నుండి 80 సంవత్సరాల వయసు వరకు యోగాసనాలు వేయడంతో పాటు ప్రాణాయామం సూర్య నమస్కారాలు శరీరానికి శరీరం లోపల ఉండే అవయవాలకు ఎంతో ఉత్తేజంగా రక్త ప్రసరణ జరిగి ఆరోగ్యకరంగా ఉంటారని ఆయన తెలిపారు. యోగాసనాలు ప్రాణాయామం సూర్య నమస్కారాలు వల్ల శరీరంలో వృద్ధాప్యానికి చోటు లేకుండా పోతుందన్నారు. వీటితోపాటు తెల్లవారుజామునే నడవడం చేయడం వల్ల శరీరం మనోవికాసానికి తోడ్పడుతుందన్నారు. నిద్రలేమితో బాధపడేవారు యోగాసనాలు వేయడం వల్ల సంపూర్ణమైన నిద్ర లభిస్తుందని యోగ గురువు ఆప్కో ప్రసాద్ తెలిపారు.



## విఆర్ పురంలో ఘనంగా రథసప్తమి వేడుక

ప్రజాభూమి, వి.ఆర్.పురం



రథసప్తమి వేడుకను మండల ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ రథసప్తమి పర్వదినం సందర్భంగా, వేకువజామున నిద్రలేచి శబరి గోదావరి సంగమ తీరంలో జిల్లేడు ఆకులు వేగాకులు తలపైన రెండు భుజాల పైన పెట్టుకొని పవిత్ర స్నానాలు చేసి, కొత్తబట్టలు ధరించి సూర్య భగవానునికి నమస్కరించి, అనంతరం ఆవుపాలతో పిడకలు పొయ్యాయి మీద వండి, చిక్కుడు కాయలు, కొబ్బరి పుల్లలతో రథం తయారుచేసి సూర్య భగవానునికి పూజలు చేసి, నైవేద్యం సమర్పించి రథసప్తమి వేడుకను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా వాకిలిలో పేడ కల్లాపు చల్లి రథం ముగ్గు వేసి, దానిలో సూర్య భగవానుని ప్రతిమ బొమ్మగిసి, రంగులు అద్దారు. సకల జగత్తుకి వెలుగునిచ్చే సూర్యుడు రథాన్ని ఎక్కి తన దిశ... నిర్దేశాన్ని మార్చుకునే రోజు రథసప్తమి, అలాంటి సమయంలో చెయ్యాల్సిన కొన్ని పనులు చెయ్యటం వల్ల ఆరోగ్యం వృద్ధి చెందటమే కాదు, దీర్ఘకాలిక వ్యాధుల నుండి కూడా ఉపశమనం లభిస్తుందని పురాణాల ద్వారా తెలుస్తోంది. హిందూ సంప్రదాయం ప్రకారం, బ్రహ్మ ముహూర్తపు శుభసమయంలో స్నానం చేయడం, సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పించడం వల్ల పాపాలు విముక్తమవుతాయని, తీవ్రమైన అనారోగ్యాలు తొలగిపోతాయని అనాదిగా వస్తున్న ఆచారం. రథసప్తమి రోజున సూర్యభగవానుడిని స్మరించుకుంటారు. దీనిని సూర్య జయంతి అని కూడా అంటారు. సూర్య భగవానుడు ప్రత్యక్షమై తన బంగారు రథాన్ని అధిరోహించాడని నమ్ముతారు. రథ సప్తమి కథలోకి వస్తే, సూర్య దేవుడు కశ్యప మహర్షి, అతని భార్య అదితికి జన్మించాడు. సూర్యుడు అన్ని జీవులకు ప్రాణ ప్రదాత ఒక సంవత్సరంలో 12 రాశుల గుండ పూర్తి ప్రయాణాన్ని పూర్తి చేస్తాడనీ, రథసప్తమి రోజున సూర్యదేవుడిని పూజించడం వల్ల సకల సౌఖ్యాలు కలుగుతాయి, అలాగే శారీరక, మానసిక బాధల నుంచి కూడా ఉపశమనం పొందుతారనీ అనాదిగా వస్తున్న ఆచారం కాబట్టి, నేటికీ భారతదేశ మొత్తం హిందువులు ఈ రథసప్తమి వేడుకను జరుపుకుంటున్నారు.

## ప్రాధమిక దశలో చికిత్సతో కేన్సర్ నివారణ
### -సూర్య గ్లోబల్ డా.వీర్రాజు

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ




మారుతున్న జీవన విధానం, ఆహారపు అలవాట్లతో కేన్సర్ కేసులు ఎక్కువగా నమోదవు తున్నాయని,కేన్సర్ ను ప్రాధమిక దశలో గుర్తించి తగిన చికిత్స పొందితే నివారణ సాధ్యమని సూర్య గ్లోబల్, టీమ్ హాస్పిటల్స్ వ్యవస్థాపకులు డా.బీహెచ్ పీఎస్. వీర్రాజు పేర్కొన్నారు. ప్రపంచ కేన్సర్ దినోత్సవం సందర్భంగా మాధవపట్నం రైల్వే గేటు వద్ద నున్న సూర్య గ్లోబల్ హాస్పిటల్ వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డా.వీర్రాజు మాట్లాడుతూ కేన్సర్ వ్యాధి పట్ల ఆందోళన వద్దని, అవగాహనతో నివరించవచ్చని అన్నారు.ప్రాధమిక దశలో గుర్తించి చికిత్స పొందితే 99శాతం నివారణ సాధ్యమన్నారు. ముఖ్యంగా మహిళల్లో కేన్సర్ కేసులు అధికంగా నమోదవుతున్నాయన్నారు. కేన్సర్ కు తమ సూర్య గ్లోబల్ హాస్పిటల్ లో అత్యాధునిక సాంకేతికతతో చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో డైరెక్టర్ డా.కరుణ,రాజా, ఏవో తిరుపతి రావు, వైద్యులు, పిఎంపి అసోసియేషన్ ప్రతినిధులు, నర్సింగ్ కాలేజి ప్రతినిధులు, విద్యార్థులు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దాడిశెట్టి వ్యాఖ్యలపై సంచుల వర్తకులు అభ్యంతరం

ప్రజా భూమి తుని

ప్రభుత్వ పెద్దలను కలవడం ఓ మర్యాద, పార్టీలు వేర్వేరు అయినా గ్రామాభ్యుదయాన్ని కాంక్షించేఎవరైనా ప్రభుత్వ పెద్దలను కలవడం గ్రామ సంస్కృతి అని తుని మండలం పాతసంచుల వర్తక సంఘం ప్రతినిధులు అన్నారు.అందులో భాగంగానే మీరు అధికారంలో ఉన్న సమయంలో మిమ్మల్ని కలిసారని, ఇప్పుడు అధికార పెద్దలు యనమల రామకృష్ణుడు,యనమల దివ్యలను కలుసుకుంటున్నామని ఆనాడు లేని తప్పు ఈనాడు తప్పు ఎలా అవుతుందని మాజీ ఎమ్మెల్యే దాడి శెట్టి రాజాను ప్రశ్నించారు.ఈ మేరకు కోలా భీమేశ్వర రావు సంఘప్రతినిధులు ఓ ప్రకటనను విడుదల చేసారు.గ్రామపెద్దలను కుక్కలుగా రాజా సంభోదించడంపై తీవ్ర అభ్యంతరం తెలిపిన ఈ వ్యాఖ్యలను మీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు

## కుంతి మాధవస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తాం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో పురాతనంగా ప్రసిద్ధిగాంచిన కుంతి మాధవస్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని మీడియా సమావేశంలో దేవస్థానం కార్యనిర్వాహణఅధికారి నున్న శ్రీరాములు తెలిపారు. ఆరవ తేదీ నుంచి 13వ తేదీ వరకు కళ్యాణ్ మహోత్సవంలు అత్యంత వైభవంగా జరుపుతున్నామన్నారు. భక్తులందరూ స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కార్యక్రమాలను తిలకించాలని కోరారు. ఆరవ తేదీన గురువారం ఉదయం ఐదు గంటల నుండి పంచామృతఅభిషేకం, గ్రామోత్సవం, ఏడవ తేదీన ఉత్సాహంతులుగా అలంకరించబడతారు. ఎనిమిదవ తేదీన స్వామివారికి వేద పండితులు పంచామృతం అభిషేకాలు ఉంటాయన్నారు.9 వ తేదీన స్వామివార్ల ను శేషవాహనంపై ఊరేగింపు జరుగుతుంది.10వ తేదీన స్వామివార్ల ను పొన్న వాహనంపై వీధిలో ఊరేగింపు.11న అతి వైభవంగా స్వామివార్లను వివిధ విద్యుత్తు అలంకరణతో రథోత్సవం.12న ఉప్పాడ సముద్రం తీరం వద్ద స్వామివారికి చక్రస్నానం, 13వ తేదీన ఉదయం 5 గంటల నుండి స్వామివారికి పంచామృతఅభిషేకం, కుంకుమ పూజలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు చక్రవర్తుల నరసింహ%శీ%ఆచార్యులు, మాజీ చైర్మన్ కంచర్ల రాంబాబు,విశ్వ హిందూపరిషత్ నాయకుడు దువ్వ వెంకటేశ్వరరావు, కొండెపూడి శివ, కోలా సాయి మున్సిపల్ కౌన్సిలర్ ,కోళ్ల బంగారుబాబు, టిడిపి నాయకులు రాయవరపు తిరుమలరావు, దాసరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ ను మర్యాద పూర్వకంగా బి.ఎన్.రాజ్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మర్యాద పూర్వకంగా కలిసిన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మరియు జనసేన నాయకులు డా బి.ఎన్.రాజ్ కలిసి జిల్లా పరిస్థితులు తెలియజేసి జిల్లాలో దళితుల పై జరిగే దాడులను అరికట్టాలని యువతి పై గంజాయి ప్రభావం విపరీతంగా ఉంటుంది.దానిపై దృష్టి పెట్టీ అసాంఘిక కార్యకలాపాలు పై దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ యువతి బాగుండాలని రాష్ట్ర పరిపాలన సౌలభ్యం కోసం పాటు పడుతున్నారని వారికి అండగా ఉండి వారితో పాటు ప్రయాణం చెయ్యాలని దృఢమైన సంకల్పం తో ఉన్నామని అధికారులు కూడా ఉండాలని కోరిన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు మరియు జన సేనా నాయకులు డా.బి.ఎన్.రాజ్ తెలియజేశారు.వారు సానుకూలంగా స్పందించి జిల్లాలో శాంతి భద్రతల పై పని చేస్తానని వారు తెలియజేసారు.

## ఏ.వీనగరంలో రధ సప్తమి వేడుకలు
### యనమల సతీమణి విశేష పూజలు

ప్రజాభూమి తుని



జిల్లా వ్యాప్తంగా రధసప్తమి వేడుకలు ఎ౨ ౽ బ, ౕ ఎ౦ ౽ప త౦ ం ౧౦ జరిగాయి.ప్రధానఆలయాలు భక్తులతో పోటెత్తాయి .తొండంగి మండలం ఏవీ నగరంలోని శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో రధసప్తమి వేడుకలుజరిగాయి.యనమలసతీమణి విశేషపూజలు గావించారు. అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించారు.దైవదర్శనం చేసుకున్న భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈనెల 7వ తేదీ నుంచి జరిగే శ్రీవారి బ్రహ్మోత్సవాలవివరాలను అరిగెల నర్సింహమూర్తి తెలిపారు

## శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాభూమి గండేపల్లి.



పెద్దాపురం పట్టణం లో గల పాండవుల మెట్ట వద్ద శ్రీ సూర్యనారాయణ స్వామి వారి సన్నిధిలో పెదబ్రహ్మదేవం శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం విజయ వంతంగా జరిగినది. సుమారు మూడు వేల మంది భక్తులు ప్రసాదములు స్వీకరిం చారు. ఆదిత్య విద్యా సంస్థల కన్స్టక్షన్ డైరెక్టర్ మాడపాటి భాస్కర చంద్రారెడ్డి భాస్కర్ రెడ్డి కార్యక్ర మాన్ని ప్రారంభించగా సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్, జి.ప్రకాశరావు, పి.గంగాధర రావు,పప్పల శ్రీనివాస్, యాదవ సంఘం నాయకులు అనుముల సత్యనారాయణ, పంచగట్ల సత్యనారాయణ, పంచ గట్ల గోవింద్,దుర్గా లక్ష్మీ, నాగదేవి తదితరులు పాల్గొన్నారు .భక్తులకు ఏటువంటి ఇబ్బందులు కలగకుండా ఎస్. ఐ . మౌనిక,పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

## వచ్చారమ్మా వెళ్ళారమ్మా.. కారు దిగలేదమ్మా వెళ్లారమ్మా...

### - ఇది పరిస్థితి కాకినాడ జిల్లా కలెక్టర్ గారి ఏలేశ్వరం మండల పర్యటన.....

ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం

కాకినాడ జిల్లా కలెక్టర్ ఏలేశ్వరం మండలంలోని రమణయ్యపేట నుంచి జె అన్నవరం గ్రామం వరకు మంజూరైన ఆర్ అండ్ బి రహదారి నిర్మాణ అభివృద్ధి పనులను పరిశీలించేందుకు మంగళవారం వస్తున్నట్లుగా అధికారులకు సూచనలు జారీచేశారు. కలెక్టర్ షణ్ముఖ సగిలి పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట 20 నిమిషాలకు ఏలేశ్వరం మండలం రమణయ్యపేట నుంచి జె అన్నవరం వరకు గల 13 కిలోమీటర్ల ఆర్ఎంపీ రహదారిని నూతనంగా నిర్మిస్తున్నారు. ఆ రహదారిని ఒంటిగంట 20 నిమిషాలకు పరిశీలించి అనంతరం ఒంటిగంట 30 నిమిషాలకు నిష్కరించి మరో 10 నిమిషాల్లో అనగా ఒంటిగంట 40 నిమిషాలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి చేరుకొని అక్కడ లంచ్ చేసి రెండు 15 నిమిషాలకు నిష్క్రమించి స్థానిక ఏపీ బాలికల గురుకుల పాఠశాలకు 2 రెండు గంటల 20 నిమిషాలకు చేరుకుని పాఠశాల పనితీరును పదినిమిషాలు గమనించి తిరిగి రెండు 30 నిమిషాలకు నిష్క్రమించి రెండు గంటల 40 నిమిషాలకు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని ఆసుపత్రి పనితీరును గమనించి తిరిగి 3:15 నిమిషాలకు అక్కడినుండి నిష్క్రమించి ఏలేశ్వరం మండలం తిరుమల గ్రామంలో ఏర్పాటు చేయబడిన కార్యక్రమంలో పాల్గొని తిరిగి అక్కడ నుంచి నాలుగు గంటలకు మండలంలోని ఎర్రవరం గ్రామంలో అంగన్వాడీ సెంటర్లో న్యూట్రిషన్ ప్రోగ్రాం ఏ విధంగా నడుస్తుందో పరిశీలించి నాలుగు 30 నిమిషాల నిష్క్రమించి అక్కడినుండి కాకినాడ కలెక్టరేట్ వెళ్తున్నట్టుగా అడ్వాన్స్ టూర్ ప్రోగ్రాం పంపించారు.



దీంతో కలెక్టర్ సన్మోహన్ సగిలి పర్యటన షెడ్యూల్ ప్రకారంగా అధికారులు రెవెన్యూ అధికారులు మండలాభివృద్ధి అధికారులు స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అధికారులు ఏపీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల యాజమాన్యం తో పాటు మండల హెడ్ క్వార్టర్ లో ఉన్న అన్ని కార్యాలయాల అధికారులు మండలంలోని తిరుమలి గ్రామంలో ఆయన పరిశీలించవలసిన ఆయిల్ ఫామ్ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన ఆవుల షెడ్డు పరిశీలించి అనంతరం ఎర్రవరంలోనే అంగన్వాడి సెంటర్ తో పాటు న్యూట్రి గార్డెన్ పరిశీలించవలసి ఉండగా కలెక్టర్ రమణయ్యపేట ఆర్ అండ్ బి రహదారిని 10 నిమిషాల్లో పరిశీలించి హుటాహుటిన కాకినాడ తరలి వెళ్ళిపోయారు. అయితే రమణయ్యపేట గ్రామంలో నివసిస్తున్న సుమారురెండు వేల మంది ప్రజలకు సంబంధించిన స్మశాన వాటిక లేదని గ్రామంలో స్మశాన వాటికకు స్థలం కేటాయించేందుకు రెవెన్యూ అధికారులను ఆదేశించారని గ్రామ ప్రజలు కలెక్టర్ ను కలిసి అభ్యర్థించారు. అలాగే గ్రామం మీదుగా వేస్తున్న ఆర్ అండ్ బి రహదారి కాంట్రాక్టర్ గత ఐదు సంవత్సరాల నుండి పనిచేస్తున్న ఇప్పటివరకు ఆ రహదారి నిర్మాణం పూర్తి కాలేదని అయితే నిర్మాణం లో ఉన్న రహదారిపై నుండి వాహనాలు వెళ్లడంతో దుమ్ము ధూళి ఎగసిపడుతూ నివాసాలలో ఉంటున్న ప్రజలకు అనేక ఇబ్బందులు పాలవుతున్నామని ఫిర్యాదు చేశారు. ఆర్ అండ్ బి రహదారి నిర్మాణంలో ఇప్పటి వరకు జరిగిన పనిని పరిశీలించిన కలెక్టర్ కనీసం ఆ రహదారిపై పది నిమిషాలు కూడా కారు దిగి పరిశీలించలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చారమ్మ వెళ్లారమ్మా అన్న చందాన జిల్లా కలెక్టర్ షణ్ముఖ్ సగిలి పర్యటనపై పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. జిల్లా అధికారి వస్తుంటే తమ యొక్క సమస్యలు ఆయన దృష్టికి తీసే తీసుకొచ్చేందుకు ఎంతో మంది ఆశగా ఎదురు చూసిన వారికి నిరాశ మిగిలింది. ఏలేశ్వరం పట్టణంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారు. నగర పంచాయతీ అధికారులు నిర్లక్ష్య వైఖరికి గ్రామంలో కుక్కలు పారిశుద్ధ్యం కోతులు మంచినీటి కుళాయిలో టేప్లు లేకపోవడం దీంతో మంచినీరు వృధాగా పోవడం. మురికి కాలవలో ఉన్న పూడిక తీతలు తీయకపోవడంతో దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడడం, రెయిన్బోలు వీధిలైట్లు 365 రోజులు వెలుగుతూ ఉండడం తో వృధాగా నగర పంచాయతీ కి కరెంటు ఖర్చు అవ్వడం వీధి రోడ్లు నిర్మించకపోవడం ప్రజలు లేని దగ్గర రోడ్డు వేయడం అప్పన్నపాలెం వంతెన కూలిపోయి ఉండడం తదితర సమస్యలతో పాటు దూర ప్రాంతాల నుండి కొంతమంది రైతులు కోతులను అర్ధరాత్రి పట్టణంలో విడిచి వెళ్లడం వంటి సమస్యలతో ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోని ప్రజలు సతమతమవుతున్నారు. జిల్లా అధికారైన కలెక్టర్ రావడంతో తమ సమస్యల పరిష్కారం కోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూసిన ప్రజలకు నిరాశ మిగిల్చి కలెక్టరు హుటాహుటిన కాకినాడ తరలిపోవడంపై తమకు దిక్కు ఎవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలను ఒకరోజు పూర్తిగా కేటాయించి పరిశీలించి పరిష్కార మార్గాలను ఆలోచించి చర్యలు చేపడతారని ఆశతో పత్రిక ముఖంగా వారు వెల్లడించారు.

## అన్నవరం సత్య దేవి మహిళా డిగ్రీ కళాశాల నందు అంతర్జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం

అంతర్జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం పురస్కరించుకొని కళాశాల విద్యార్థులకు డాక్టర్ సలాది రత్న మౌనిక ( మెడికవర్ హాస్పిటల్ ) వారిచే క్యాన్సర్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సలాది రత్న మౌనిక మాట్లాడుతూ ఈ రోజుల్లో క్యాన్సర్ అనేది అదుపు లేకుండా విచ్చలవిడిగా వ్యాప్తి చెందుతున్న భయంకర వ్యాధి అని దాని గురించి అందరూ ముఖ్యంగా విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉంటేనే దాని నివారణ మరియు నియంత్రణ చేయగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ డి కళాశాల ప్రిన్సిపల్ వి. అనంతలక్ష్మి. కె.ఝాన్సీ లక్ష్మి కన్వీనర్ ఆఫ్ ఉమెన్




ఎంపవర్మెంట్. .ఎన్.పి వి లక్ష్మీదేవి నెంబర్ ఆఫ్ ఉమెన్ ఎంపవర్మెంట్,లెక్చరర్ ఇన్ కామర్స్. వివేకానంద సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ కాకినాడ జిల్లా గౌరవ అధ్యక్షులు: కె .తాతారావు. జిల్లా అధ్యక్షులు: పి.వి సత్యమూర్తి. జిల్లా కార్యదర్శి: కె. సురేష్. జిల్లా ట్రెజరర్ : బృందావనం బెహరా. జాయింట్ సెక్రెటరీ : పి. విజయ మౌళివిక మరియు కొందరు గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు రేపటి తరం పౌరులు ఆర్థికంగా, సామాజికంగా, శారీరకంగా పటిష్టంగా ఉండాలని. వీలైనంతవరకు తగిన జాగ్రత్తలు అనుసరిస్తూ క్రమశిక్షణా భరితమైన జీవన విధానాన్ని అనుసరిస్తూ పౌరుల వ్యక్తిగత జీవితానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధి కూడా తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారిచే క్యాన్సర్ వ్యాధిపై సేకరించిన కొన్ని వివరాలు గల కరపత్రాలను పంచిపెట్టడం జరిగింది.

## పిఠాపురం జిల్లా కన్వీనర్ గా కంబాల నారాయణరావు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం నియోజవర్గం సమరసత సేవా ఫౌండేషన్ కాకినాడ జిల్లా కన్వీనర్ గా విరవాడ గ్రామానికి చెందిన కంబాల నారాయణరావును రాష్ట్ర కన్వీనర్ కొండా రెడ్డి నియమించారు.పిఠాపురం శ్రీ సూర్య నారాయణ గ్రంధాలయ భవనంలో జరిగిన పిఠాపురం మండల సమావేశంలో మండల నాయకులు ఆయనను సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు నుండి సమరసత సేవా ఫౌండేషన్ లో కాకినాడ డివిజన్ కన్వీనర్ గా, జిల్లా దేవాలయాల నిర్మాణ ప్రముఖుగా, జిల్లా సహా కన్వీనర్ గా పలు బాధ్యతలు నిర్వహించానని దేశం కోసం ధర్మం కోసం పని చేసే ధార్మిక సంస్థలో నాకు పని చేసే అవకాశం కల్పిస్తున్న రాష్ట్ర కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ అవకాశం రావడానికి కారణం అయిన ఆర్ఎస్ఎస్ గోదావరి విభాగ్ వ్యవస్థాపక ప్రముఖ




పెమ్మసాని రామ చంద్రరావుకి , ప్రచార ప్రముఖ నందూరి కృష్ణకి జిల్లా ధర్మ ప్రచారక్ పడాల రఘుకి, గోదావరి జోన్ ధర్మ ప్రచారక్ తోట జగన్నాథంకి, రాష్ట్ర ధర్మ ప్రచారక్ ముద్దు సాయి రామ్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా మహిళా విభాగం ప్రముఖ అదట్రా వరహాలు పిఠాపురం ఖండ ధర్మ ప్రచారక్ కట్టా బంగార్రాజు, మండల కన్వీనర్ ముమ్మిడి శ్రీనివాస్ రావు, సహా కన్వీనర్ కూరాకుల వీరబాబు,పి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సి రాయవరం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**ఎలుకల సజీవ బొరియలు గుర్తించుట పై రైతులకు అవగాహన సదస్సు.**

**మండల వ్యవసాయ శాఖ అధికారిని బి జ్యోతి**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం సి రాయవరం గ్రామం నందు మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సామూహిక ఎలుకల నిర్మూలన కోసం ముందుగా పొలంలో ఎలుకల సజీవ బొరియలను గుర్తించి ఒక హెక్టారుకి 25 బొరియలు ఉంటే నష్టం తక్కువ అని, 25-50 బొరియలు ఉంటే నష్టం మధ్యస్థంగా ఉందని, 50 కంటే ఎక్కువ బొరియలు ఉంటే నష్టం ఎక్కువగా ఉంటుందని అంచనా వేసుకోవాలి..అంతే కాకుండా ఎలుక ఆశించిన పొలంలోవరి దుబ్బులను ఏటవాలుగా 45 డిగ్రీల కోణంలో, నీటి మట్టం పైభాగంలో కత్తిరించి నష్టం కలిగిస్తాయి. ఈ ఆనవాళ్లను బట్టి తదుపరి మండలంలో అన్ని గ్రామాలలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలపడం జరిగింది. గ్రామ పెద్దలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు అధిక మొత్తంలో గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.



## ప్రజా అవసరాలను గుర్తించాను నిధులు తెప్పించాను :యనమల దివ్య

ప్రజా భూమి తుని

పథకమేదయినా అందులో ప్రజాప్రయోజనాలు ఇమిడి ఉంటే బాధ్యత కలిగిన ప్రజాప్రతినిధిగా ప్రతిపాదిత పనులకు అనుమతులు తీసుకొస్తానని ప్రభుత్వ విప్ యనమల దివ్య అన్నారు.అంతేగాని వైకాపాలా పాత పథకాలకు రంగులు వేసేసంస్కృతి తమ పార్టీకి లేదని ఆమె అన్నారు.ప్రజాహితమే తన అభిమతమని పేర్కొన్న యనమల దివ్య అందుకు అనుగుణంగానే కోస్తా ప్రజల ఆరాధ్య దైవం శ్రీతలుపులమ్మ లోవ దేవస్థానాన్ని భక్తుల మనోభావాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వం లోవలో ఎస్కలేటర్ నిర్మాణం కాగితాలకే పరిమితమైయ్యాయని, తాను ఎమ్మెల్యే గా గెలుపొందిన తర్వాత ఎస్కలేటర్ అవసరాన్ని గుర్తించి 28/12/24న తాజా ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపితే 3.65 కోట్లు ప్రతిపాదనలకు నెల తిరగకుండానే అంటే 21/01/2025న ప్రభుత్వం అందుకు సంబందించిన జీవో జారీ చేసిందన్నారు.ఇది కూటమి ప్రభుత్వం సాధించిన విజయని పేర్కొన్న ఆమె. పాత శాంక్షన్లకు కొత్త రంగులు పూద్చబోమని



స్పష్టం చేసారు.లోవ దేవస్థానం అభివృద్ధిలో భాగంగా ఆలయ రాజగోపురం ను మెట్టుకు 30 లక్షల అనుమతులు 20/9/2024న, సిమెంట్ రోడ్లు నిర్మాణానికి మరో 30 లక్షలకు 28/1/25న అ న ం వ ం త౦ ం ల ం తీసుకొచ్చామని జీవోలతో సహా వివరించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 42 కోట్లతో తుని నియోజవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య తెలిపారు .ఇప్పటికే కొన్ని పనులు పూర్తికాగా కొన్ని పనులు నిర్మాణ దశలో ఉండగా మరికొన్ని పాలనా అనుమతుల దశలో ఉన్నాయని ఆమె తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఎన్ఆర్జీఎస్ పథకం కింద తుని, కోటనందూరు, తొండంగి మండలాల్లో 1767.46 లక్షలతో పలు పనులు చేపట్టడం జరిగిందన్నారు.ఇందులో కోటనందూరు మండలంలో 339.90 లక్షలు, తుని రూరల్ మండలంలో 600.50 లక్షలు, తొండంగి మండలంలో 637.46 లక్షలతోతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అదే విధంగా తుని మున్సిపాల్టీ పరిధిలో 24.08 కోట్లతో పట్టణాభివృద్ధి పనులు చేపట్టామని దివ్య వివరించారు. అదేవిధంగా కోటనందూరు మండలంలో 15 లక్షలతో గ్రోయన్ల పునర్నిర్మాణ పనులు పూర్తి చేసామని,30 లక్షలతో తుని ఏరియా ఆసుపత్రి భవన నిర్మాణ మరమ్మతులను చేపట్టామన్నారు. లోవ దేవస్థానం అభివృద్ధికి ప్రణాళికలు చేయించామని ఎస్కలేటర్ అనుమతులు కూటమి ప్రభుత్వమే ఇచ్చిందన్నారు.లోవను పర్యాటకం గా తీర్చిదిద్దు తామన్నారు.అదే విధంగా వైకాపా ప్రభుత్వ నిర్వాకం వల్ల ఆర్ అండ్ బీ రహదారులు శిధిలమై ప్రజలకు ప్రాణసంకటంగా మారాయని తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కోటి 89లక్షలతో నిధులు తెప్పించి రహదారులకు మరమ్మతులు చేపడుతున్నామన్నారు

# అంతర జిల్లా దొంగల ముఠా అరెస్టు

ప్రజా భూమి అమలాపురం




అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అంతర్ జిల్లా దొంగల ముఠా ను పోలీసులు అరెస్టు చేసారు.
గత నెలలో రాజోలు లో జరిగిన దొంగతనం కేసును ఛేదించి 40లక్షల రూపాయల విలువ చేసే బంగారు నగలును 5925 గ్రాముల వెండివస్తువులను స్వాధీన పరుచుకున్నారు. అమలా పురం ఎస్ పి కార్యాలయంలో అరెస్టు చేసిన వారిని మీడియా ముందు ప్రవేశ పెట్టి ఎస్ పి బి కృష్ణారావు పూర్తి వివరాలు తెలిపారు. రాజోలు గ్రామం సత్తిరాజు వీధిలో కాపురం ఉంటున్న గేలి బాపన్న గుప్తా తన కుటుంబ సభ్యులతో గత నెల 20 వ తేదీన అన్నవరం ఓం శాంతి సమావేశాలు కు వెళ్లి 24 వతేదీన తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు పగుల గొట్టి దాదాపు 65 సవర్ల బంగారం ఆరు కేజీలు వెండి వస్తువులు అపహరించబడ్డాయన్నారు. వారిచ్చిన పిర్యాదు ఆదారంగా కేసు నమోద చేసి రాజోలు సి ఐ టి వి నరేష్ దర్యాప్తు చేపట్టారన్నారు. దర్యాప్తు లో క్లూస్ టీం డాగ్ స్క్వాడ్ క్రైమ్ పార్టీ లు నేరం జరిగిన స్థలాన్ని చుట్టు ప్రక్కల సాంకేతిక ఆదారాలు సేకరించామన్నారు. అదే కోణంలో పాత నేరస్టులను క్రైమ్ సస్పెక్ట్ షీట్ ఆదారంగా పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంనకు చెందిన గుబ్బల భాస్కర్ ను గుర్తించి అతని సహచరుడు కొత్తపల్లి నరేష్ ను అదుపు లోనికి తీసుకుని విచారించామన్నారు. నిందుతులు పశ్చి మగోదావరి జిల్లాలోని నరసాపురం పాలకొల్లు పాలకోడేరు పెనుమంట్ర రావులపాలెం రాజోలు రాజమహేంద్రవరం పోలీసు స్టేషన్ ల పరిధిలో పలు చోరీలకు పాల్పడ్డారని నిందితులు అంగీకరించిన మీదట చోరీ అయిన వస్తువులు స్వాధీనం చేసుకున్నామని వీరిని కోర్టులో ప్రవేశ పెడుతున్నట్టు ఎస్ పి బి కృష్ణారావు తెలిపారు. ఈ కేసు ఛేధించిన కొత్తపేట డి ఎస్ పి సుంకర మురళి మోహన్ ఆధ్వర్యంలో రాజోలు సిఐ టి వి నరేష్ కుమార్ ఎస్ ఐ బి రాజేష్ హెచ్ సి రామ్ కుమార్ కె వెంకట రమణ బి ఎస్ ఎన్ రెడ్డి లకు రివార్డ్ అందజేసినట్టు వివరించారు.

## వృద్ధురాలు మెడలో గొలుసు లాక్కుని పారిపోయిన దుండగుడు....!
## సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ,సిఐ లు.

ప్రజాభూమి ,రామచంద్రపురం.



ఒక వృద్ధురాలు మెడలో గుర్తుతెలియని వ్యక్తి గొలుసు లాక్కుని పారిపోయిన సంఘటన రామ చంద్రపురం పట్టణం ఏడో వార్డులో చోటుచేసుకుంది. దీంతో విషయం తెలిసిన రామచంద్రపురం డిఎస్పీ రఘువీర్, సిఐ వెంకటరమణ లు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ మేరకు మంగళవారంరామచంద్రపురం పట్టణం ఏడవ వార్డు గణేష్ నగర్ రైలు గట్టు ప్రక్కన టులెట్ బోర్డు చూసి ఇల్లు చూపించాలని చెప్పి ఇంట్లో ఉన్న కడియాల పార్వతి అనే వృద్ధురాలుని ముఖానికి మాస్క్ ధరించి ఒక వ్యక్తి కోరాడు . దీంతో ఆమె ఆ వ్యక్తికి ఇల్లు చూపిస్తుండగా మెడలోసుమారు నాలుకాసులు గొలుసు లాక్కుని పారిపోయడు .వెంటనే బాదితురాలు పార్వతిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు . ఈవిషయం తెలిసిన రామచంద్రపురం డిఎస్పీ, రఘువీర్, సిఐ వెంకటరమణ , ఎస్సై నాగేశ్వరరావులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి వివరాలు సేకరించారు.అనంతరం వీరు ఏరియా ఆసుపత్రికి వచ్చి బాధితురాలు పార్వతి ద్వారా వివరాలు సేకరించి ఆమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామచంద్రపురం ఎస్సై నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# మొక్కలు మానవ జీవనాధారం....!
## విఎస్ఎం కళాశాలలో వనం మనం లో ప్రిన్సిపాల్ అన్సారీ.

ప్రజాభూమి ,రామచంద్రపురం.



మొక్కలు మానవుని జీవితానికి జీవనాధరమని విఎస్ఎం అటానమస్ డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎన్ అలీ అన్సారీ అన్నారు. వనమహోత్సవ వారోత్సవాల్ని పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ మొదటి మొక్కని నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల బోటని డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టి విద్యార్థులకు కార్యక్రమ ముఖ్యోద్దేశాన్ని వివరించారు. ఇటువంటి కార్యక్రమాల నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో సామాజిక సేవా నైపుణ్యాలు పెంపొం దిడం అభినందనీయమని కళాశాల వైస్ ప్రెసిడెంటు ఎంఎస్ఎన్ మూర్తి డిపార్ట్మెంటు అధ్యాపకుల్ని అభినందించారు. లైఫ్ సైన్స్ హెచ్ ఓ డి ఎ చంద్రావతి, బోటని అధ్యాపకులు యమ్ రాజేశ్వరి, యమ్ . రత్నజ్యోతి,యమ్ అరుణ్ థెరిస్సా, లైబ్రెరియన్ సి.హెచ్ రామకృష్ణ విద్యార్థిని విద్యార్థులు పాల్గున్నారు.

# క్షతగాత్రులకు వైసీపీ ఇన్చార్జి పరామర్శ....!

ప్రజాభూమి, రామచంద్రపురం.



రోడ్డు ప్రమాదంలో గాయాలు పాలైన క్షతగాత్రులను రామచంద్రపురం నియోజక వర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పిల్లి సూర్య ప్రకాష్ పలువురు నేతలతో కలిసి పరా మర్శించారు. మంగళవారం రామచంద్రపురంపట్టణ 9 వ వార్డ్ లో జుత్తుక గులాం హుస్సేన్ (బాష ) ఫ్యామిలీ ఇటీవల యాక్సిడెంటుకి గురికావడంతో దెబ్బలు తగలడంతో వారిని కలిసి ప్రమాదానికి గల కారణాలను అడిగితెలుసుకున్నారు.ఆయన తో పాటు 9వ వార్డు కౌన్సిలర్ కోటి శ్రీకన్య దుర్గాప్రసాద్, సర్పంచ్ కట్ట గోవింద్ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం డిపో నుండి కుంభమేళాకు బస్సు ప్రారంభం.

ప్రజాభూమి ,రామచంద్రపురం.



"మహా కుంభ మేళా – అయోద్య " యాత్రకు ప్రత్యేక బస్సును రామచంద్రపురం డిపో నుంచి ప్రారంభించారు. ఈమేరకు మంగళవారం.డిస్ట్రిక్ట్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, కాకినాడ , కోనసీమ జిల్లా అధికారి ఏం శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఈ సంధర్భము శ్రీనివాసరావు రామచంద్రపురం డిపో,బస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటిటారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం, రావులపాలెం,డిపో మేనేజర్లు, రామచంద్రపురం డిపో సిబ్బంది, డిపో సూపర్వైసర్లు, తదితరులు పాల్గొన్నారు. కాగా కార్యక్రమం సూపరింటెండెంట్ కె.రవికుమార్ ఆధ్వర్యములో నిర్వహించారు.

# పీఎంపీలచే ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



కమ్యూనిటీ పారామెడిక్స్ &ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పియంపి అసోసియేషన్) రాజమహేంద్రవరం శాఖ ఆద్వర్యంలో మంగళవారం ప్రపంచ కేన్సర్ అవగాహన దినోత్సవం పురస్కరించుకుని ధవళేశ్వరం స్టేట్ బ్యాంకు నుండి మెయిన్ రోడ్ మీదుగా బస్ స్టాండ్ వరకు మండల అధ్యక్షులు రహమాన్ ఖాన్ సారధ్యంలో సత్యం నర్సింగ్ కాలేజీ విద్యార్థినులు,పీఎంపీ సభ్యులు కలిసి 'అందరం ఏకమవుదాం క్యాన్సర్ ను అరికడదాం' అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ధవళేశ్వరం సీఐ టి గణేష్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ క్యాన్సర్ పై అవగాహన కల్పించడం లో పీఎంపీలు చేస్తున్న సేవలను అభినందనీయమని అన్నారు,నేటి యువత మద్యానికి బానిసై జీవితాలను పాడుచేసుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు హాజరై మాట్లాడుతూ క్యాన్సర్ ను ముందుగా గుర్తించాలంటే అవగాహన ముఖ్యమని అన్నారు. ఈ సంవత్సరం ప్రపంచ ఆరోగ్య సంస్థ నినాదం "యునైటెడ్ బై యునిక్యూ" ప్రకారం ఏకమవ్వడం ద్వారా ఏకీకృతం కావాలి క్యాన్సర్ కారకాల నుండి సంరక్షణ పై దృష్టి సారించి, సంరక్షణ లో మార్పు తీసుకురావడానికి కొత్త మార్గాలను అన్వేషించి ఐకమత్యం తో క్యాన్సర్ పై పోరుసాగించి దీనిని ఎదుర్కొనగలమనేది లక్ష్యం అని అన్నారు,ప్రభుత్వం అందించే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు అందరూ చేయించుకునేలా ప్రజలలో మమేకమై ఉండే పీఎంపీలు అవగాహన కల్పించాలని, ప్రస్తుత జీవనశైలి, వాతావరణ కాలుష్యం, మద్యపానం, ధూమపానం, వ్యాయామం లేకపోవడంతో ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారని,నేడు ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగం చాలా ప్రమాదకరమైన స్థితికి తీసుకుని వెళు ందని అన్నారు.ప్రతీ ఒక్కరూ రోగి పక్షాన నిలబడి మేము న్నామని ధైర్యం చెప్పాలని సూచించారు.రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ క్యాన్సర్ ను ప్రారంభంలోనే గుర్తించి నాణ్యమైన చికిత్స అందిస్తే రోగి తప్పకుండా కోలుకుంటాడని చికిత్స తో పాటు మంచి పోషకవిలువలు ఉన్న ఆహారాన్ని అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పీ దేవానందం,మండల కార్యదర్శి మట్టా రమేష్, కోశాధికారి యు ప్రసాద్ బాబు,బేబీ సరోజిని, వి శైలజ,ఎస్ లక్ష్మణరావు, కోల లక్ష్మీనారాయణ,ఎమ్ బాపూజీ, గట్టి శ్రీనివాస్, కోట ప్రసాద్, కె రామలింగేశ్వరరావు,నూకరాజు, సుబ్బారాయుడు,జయిడ్,కరగా సత్యనారాయణ పాల్గొన్నారు.

# చేదువాడలో హెల్మెట్ ప్రాముఖ్యతపై గొల్లపాలెం ఎస్సై అవగాహన....!

ప్రజాభూమి ,రామచంద్రపురం.



కాజులూరు మండలం చేదువాడ గ్రామంలో కోరంగి కెనాల్ వంతెన వద్ద గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ మేరకు మంగళవారంకాకినాడ జిల్లా ఎస్ పి జి బిందు మాధవ్, ఆదేశాల మేరకు గొల్లపాలెం ఎస్ ఐ మోహన్ కుమార్ చేదువాడ జంక్షన్ వద్ద ప్రజలకు, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ యొక్క ప్రాధాన్యత తెలియజేసి, సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు చేసారు. అదే విధంగా చేదువాడ జంక్షన్ వద్ద సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఈసంధర్భంగా వ్యాపారులకు సూచించారు. సందర్భంగా ఎస్సై మోహన్ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాల తప్పనిసరిగా హెల్మెట్ వాడుకుని అనివార్యం కారణంగా జరిగే ప్రమాదాల్లో ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు .అలాగే నిబంధన ప్రకారం రహదారి భద్రతలు పాటించాలని సూచించారు.



## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

**తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నిర్విరామం గా సాగుతున్న డొక్కా సీతమ్మ క్యాంటీన్**

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద సార్వత్రిక ఎన్నికల అనంతరం ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు . ఈ రోజు కార్యక్రమానికి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మరియు రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ హాజరై జనసైనికులతో కలిసి పేదలకు అన్నం వడ్డించారు.ఈరోజు ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా 500 మంది భోజనాలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు .ఈ కార్యక్రమం లో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయిగుణశేఖర్,రాజనాల శ్రీను,సూరపురెడ్డి నరేష్,మాదారపు వీరబాబు , కుంచె రాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## తుని లో మండలి ఎన్నికల సందడి టీడీపీ ప్రచార హోరు

ప్రజా భూమి తుని




శాసన మండలి ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలుగు దేశం పార్టీ వార్ వన్ సైడే అయినప్పటికీ వ్యూహాత్మకంగానే అడుగులు వేస్తుంది.అసెంబ్లీ సెగ్మెంట్లకు పరిశీలకులను నియమించింద తుని సెగ్మెంట్ కు పరిశీలకుడిగా వచ్చిన పలాస మాజీ మున్సిపల్ చైర్మెన్ వజ్జ బాబూరావు ఇవాళ తుని కూటమి కార్యాలయం శ్రేణులతో సమావేమైయ్యారు అనంతరం సీనియర్ నేతలు ఇనుగంటి సత్యనారాయణ చింతంనీడి అబ్బాయిలతో ప్రచారం నిర్వహించారు.ఈకార్యక్రమంలో,యనమల లచ్చబాబు, పోలిశెట్టి మార్కేండేయులు తమరాన సత్యనారాయణ,గెద్దమూరి శివ , మంతెన గంగాధర్,జక్కాన రాము నాయుడు,పోతల రాంబాబు, వంగలపూడి నాగేశ్వరరావు, లంక సునీల్ కూరపాటి రఘు,సిద్దాంతపు సత్తిబాబు, ముప్పిడి జమీలు,నెమ్మాది సత్యనారాయణ, బోడపాటి కిరణ్,,దిబ్బ గోవిందు సుర్ల బోడయ్య,ఎండపల్లి రాజు,పల్లెల నాగేశ్వరరావు, ఎస్కే వల్లి దేశింశెట్టి సత్తిబాబు,కర్రి శివ,గొర్ల నూకరాజు,గేదేల కృష్ణమూర్తి,దాసరి నాగరాజు,, తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**-టిడిపి సమన్వయకర్తకు యూనియన్ నాయకుల వినతి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూనియన్ నాయకులు మంగళవారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు సిఐటియు పట్టణ కన్వీనర్ వీఆర్ రాము, మునిసిపల్ యూనియన్ కార్యదర్శి జగదీష్ తదితర కార్మికులు విన్నవించి తమ సమస్యలను వివరించారు. అనంతరం సిఐటియు నాయకులు మాట్లాడుతూ, మాట్లాడుతూ, హిందూపురం మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులు గత 35 సంవత్సరాలుగా 220 మంది పనిచేస్తున్నారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ఆప్కాస్ విధానం తీసుకొచ్చిందని, ఈ విధానం వల్ల కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, కార్మికుల చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆప్కాస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే హిందూపురం మున్సిపాలిటీలో 10 మంది కార్మికులు కొంతకాలం క్రితం చనిపోవడం జరిగిందని, వీరికి ప్రభుత్వం నుండి ఎలాంటి డెత్ క్లైమ్ లు అమలు కాలేదని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు. 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు ఎటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా నిర్ధాక్షణంగా కార్మికులను తొలగించినారని, కోవిడ్ సమయం లో పనిచేసిన కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని, కార్మికులందరికి కనీసం రూ. 32000 ఇవ్వాలని లేదా సుప్రీం కోర్ట్ చెప్పిన ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. వీటితోపాటు పనిముట్లు, పరికరాలు, రక్షణ పరికరాలు, సబ్బులు, యూనిఫామ్, చెప్పులు, కొబ్బరి నూనె ఇవ్వాలని కోరారు. ఆయా సమస్యలపై శ్రీనివాసరావు స్పందిస్తూ కార్మికులు తమ దృష్టికి తెచ్చిన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని, సమస్యల పరిష్కారం కానిపక్షంలో కార్మికులు 20 రోజుల తర్వాత పోరాటాలకి వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ యూనియన్ అధ్యక్షులు మల్లికార్జున, సహాయ కార్యదర్శి గురునాథ్, కోశాధికారి ఆనంద్, సంయుక్త కార్యదర్శి చంద్ర, ఉపాధ్యక్షులు రామచంద్ర, కమిటీ సభ్యులు బాబయ్య, రమేష్, మహిళలు ఓబులమ్మ, సుబ్బలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం నూతనంగా ఎన్నికైన హిందూపురం మున్సిపల్ చైర్మెన్ డిఈ రమేష్ కుమార్ ను తన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందించారు. ఈ సందర్భం గా రమేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొనే సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకొంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి రియాజ్, వివిధ పాఠశాలల కరెస్పాండెంట్లు సతీష్, ముస్తఫా ఆలీ ఖాన్, రాధాకృష్ణ, శేషగిరి, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.



## జగన్ ను మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకుందాం

**- కష్టపడిన వారికి పార్టీలో గుర్తింపు**

**- వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి**

ప్రజాభూమి, వేంపల్లె

వైయస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందామని వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గండి రోడ్డులోని వైయస్సార్సీపీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీలో ఉన్న 47 మంది క్రియాశీలక సభ్యులతో మండల నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పదవులు అలంకరించిన వారందరూ పార్టీ కోసం సమిష్టిగా కృషి చేయాలన్నారు. పదవులు అనేటివి చిన్నవి పెద్దవి అని తేడా లేకుండా కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల ఉపాధ్యక్షులు మునీర్ భాష, రవిశంకర్ గౌడ్ తదితర మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఉయ్యాలవాడ విగ్రహా ఏర్పాటుకు 31,116 ఆర్థిక సాయం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో రెడ్డి కమ్యూనిటీ డెవల ప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో త్వరలో ఏర్పాటు చేసే ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ ఏర్పాటుకు దాసరి వెంకట శశికాంత్ రెడ్డి( ఉడవగండ్ల) తన వంతుగా 31,116 రూ ఆర్థిక సహాయాన్ని అందించినట్లు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డి పేర్కొన్నారు.ఈ సంద ర్భంగా దాసరి వెంకట శశికాంత్ రెడ్డి కి ఉయ్యాల వాడ నరసింహారెడ్డి జ్ఞాపికను ఆయన అందజే శారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలో ఉయ్యాల వాడ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించే రెడ్డి కమ్యూనిటీ దాతలు ముందుకు రావాలని కోరారు. ఇంతవరకు పులి వెందులలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం లేదని ప్రస్తుతం ఆ ఏర్పాట్ల లో ఉన్నామన్నారు. త్వరలోనే ఘనంగా ఉయ్యాల వాడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, పులివెందుల వైస్ ఎంపీపీ కోరా విశ్వనాథ్ రెడ్డి అంకిరెడ్డి సురేష్ రెడ్డి, ఎద్దుల మారుతి మోహన్ రెడ్డి ,రెడ్డి ప్రముఖులు తదిత రులు పాల్గొన్నారు.

## రథసప్తమి వేడుకలలో సూర్యప్రభ వాహనంపై దేవదేవుడు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని శ్రీ పద్మావతి సమేత వెంకటరమణ స్వామి ఆలయంలో మంగళవారం రథసప్తమి వేడుకలుఘనంగా నిర్వహించారు. సూర్యప్రభ వాహనంపై దేవదేవుడైన వెంకటరమ ణుడు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలో ప్రధాన అర్చకులు వరదా చార్యులు ఉదయాస్తమాన వెంకటరమణునికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన తదితర పూజ కైంకర్యాల అనంతరం వెంకటరమణుడు కన్నుల కనువిందుగా ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వెంకటరమణుడు ని సూర్యప్రభ వాహనంపై పురవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. స్వామివారిని భక్తులు దర్శించుకు ని గోవిందా గోవిందా వెంకటరమణా గోవిందా అంటూ నినాదాలు చేస్తూ తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

## బేటి బాచావో బేటి పడావో పై అవగాహన

- భ్రుణ హత్యలు నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత
- సమాజంలో ఆడ, మగ ఇద్దరు సమానమే

ప్రజాభూమి, వేంపల్లె



గర్భ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, లింగ సమానత్వం, బాల్య వివాహాలు అరికట్టడం, ఫోక్సో చట్టం, మహిళల చట్టం తదితర అంశాలకు సంబంధించిన బేటి బాచావో బేటి పడావో పై తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఆశా డే సందర్భంగా తాళ్లపల్లి పిహెచ్సిలో డిప్యూటీ డెమో అధికారిణి రమణమ్మ మాట్లాడుతూ ఆడ, మగ ఇద్దరు సమానమే అని భావించినప్పుడే సమాజాభివృద్ధి సాధ్యపడుతుం దన్నారు. అలాగే భ్రుణ హత్యలు నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతని, లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే గుర్తింపు రద్దుతో పాటు మూడేళ్ల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తారన్నారు. అంతేకాకుండా ఫుడ్ ఫోర్టిఫికేషన్, ఎనీమియా ముక్త్ భారత్, విటమిన్ ఏ లోపంపై డాక్టర్ స్వాతిసాయి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిజాముద్దీన్, హెచ్ఇ షఫిఉన్నిషా, సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్వైజర్లు వెంకటలక్ష్మి, అరుణాదేవి, అంకయ్య పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన

### - పిహెచ్సి వైద్యురాలు స్వాతిసాయి

ప్రజాభూమి, వేంపల్లె



క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ స్వాతిసాయి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా తాళ్లపల్లి గ్రామంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఏటా ఫిబ్రవరి 4 ప్రపంచ వ్యాప్తం గా క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహిస్తారని, క్యాన్సర్ బారిన పడకూడదంటే ప్రజలంతా ఈవ్యాధిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాధి కారకాలు, నివారణ గుర్తించే విధానం, చికిత్స వంటి అంశాలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. హెల్త్ ఎడ్యూకేటర్ షఫిఉన్నిషా, సూపర్వైజర్లు, సిహెచ్ఓలు, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.



## ఒంటిమిట్టలో వైభవంగా రథసప్తమి వేడుకలు

ప్రజా భూమి ఒంటిమిట్ట:

రెండో అయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్టలో మంగళవారం రథసప్తమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. కోదండ రాముని శోభాయమానంగా ముస్తాబు చేసి ఊరేగింపు నిర్వహించారురథసప్తమి పురస్కరించుకొని గ్రామోత్సవం కన్నుల పండుగ జరిగింది,ఆలయ ప్రధాన అర్చకులువీణ రాఘవా చారులు ఆధ్వర్యంలో పేద పండితుల మంత్రోచ్ఛా రణల మధ్య భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం నిర్వహిం చారు. గ్రామోత్సవం సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయ కర్పూరం సమర్పించారు టీటిడి అధికారులు గ్రామోత్సవాన్ని పర్యవేక్షించారు

## విద్యార్థినులకు క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భం గా ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టూ తరపున విద్యార్థినులకు క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమా న్ని నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో గైనకాలజీ విభాగానికి చెందిన డాక్టర్ జ్యోతి పాల్గొని విద్యార్థి నిలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించారు.మారిన జీవనశైలి మరియు వివిధ రకాల ఆహారపు అలవాట్ల వలన పురుషులు మహిళలు అనే లింగ భేదం లేకుండా క్యాన్సర్ కు గురి అవుతున్నారన్నా రు .కణాల పెరుగుదలలో నియంత్రణ లేకుండా పెరిగి కణుతులను ఏర్పరిచి ప్రమాదకరమైన క్యాన్సర్ గా మారుతున్నదని,శరీరంలోని ఏ అవయవంకైనా క్యాన్సర్ రావచ్చునీ , చర్మం,శ్వాస, జీర్ణ,జనన వ్యవస్థలలోని ఉపకణాలు దేహంలోని వివిధ గ్రంధులలో కూడా క్యాన్సర్ రావచ్చున్నారు. క్యాన్సర్ ను కార్సినోమా,సార్కోమా, లుకేమియా, లింపోమా రకాలుగా విభజించవచ్చు అని గర్భాశ యము క్యాన్సర్ ను వ్యాక్సిన్ వేయించుకోవడం వలన నియంత్రించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్.బి.శ్రీనివాసులు డాక్టర్ సి. బాల నారాయణ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ డాక్టర్.యు. శ్రీనిత,ఎన్ శ్రీనివాసులు రెడ్డి,డాక్టర్ కె.విజయలక్ష్మి ఇతర అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## యువత ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న గుట్కా విక్రయాలు

### పాన్ మసాలా మాటున గుట్కా విక్రయాలు
### జోరుగా గుట్కా విక్రయాలు
### పట్టించుకోని అధికారులు

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలో నిషేధిత గుట్కాల విక్ర యాలు జోరుగా జరుగుతున్నాయి. క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపించటం వలన అడ్డూ,అదుపు లేకుండా ఈ గుట్కాల విక్రయం జోరుగా సాగుతుంది. యువత,ప్రజల ఆరోగ్యంతో ఈ గుట్కా వ్యాపారస్తులు చెలగాటమా డుతున్నారు. పోలీసులు, విజిలెన్స్ అధికారులు పట్టించుకోకపోవడంతో పట్టణంలోగుట్కా వ్యాపారం జోరుగా సాగుతోంది. వ్యాపారానికి అడ్డు కట్ట వేయాల్సిన అధికారులు మాకెందుకులే అని ఉండడంతో వారు విచ్చలవిడిగా వ్యాపారం కొనసా గిస్తున్నారు. ప్రభుత్వం గుట్కాలు నిషేధించినప్పటి కీ గుట్కా వ్యాపారస్తులు మాత్రం పాన్ మసాలా మాటన చైనీ కైన్ , రాజా, హాన్స్, సఫారీ తదితర మత్తు పదార్థాలు పాన్ మసాలాల చాటున అమ్ము తున్నారు. కర్ణాటక ప్రభుత్వం పాన్ మసాలాలు అమ్ముకునేందుకు పర్మిషన్ ఇస్తే వాటి చాటున వ్యాపారులు విచ్చలవిడిగా నిషేధిత గుట్కాలు అమ్ముతున్నారు.పోలీసుల కళ్ళుగప్పి నిషేధిత గుట్కా ప్యాకెట్లను భారీ ఎత్తున వ్యాపారస్తులు వాటి చాటునదిగుమతి చేసుకుంటున్నారు. గుట్కా వ్యాపారం ఎక్కువ మొత్తంలో ఆదాయం రావడం తో అక్రమ వ్యాపారులు పబ్లిక్ గా మెయిన్ బజార్ లోనే అమ్ముతున్నారు. ప్రధానంగా ఈ వ్యాపారా నికి మూడింతలు ఆదాయం రావడం వలన తక్కువ కాలంలో ఎక్కువ సంపాదించవచ్చనే భ్రమలో పలువురు ఈ వ్యాపారాన్ని ఎంచుకున్నా రు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గుట్కాల నిషేధం అమలు చేసినప్పటికీ కొందరు అక్రమార్కులు మాఫియాను తలపించే విధంగా గుట్కా సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నారు. మాఫియా ఎత్తులు వేస్తూ గుట్కా ప్యాకెట్లను కిరాణా షాపుల కు చేరవేస్తున్నారు. పోలీసులు అక్కడక్కడా దాడులు నిర్వహిస్తున్నప్పటికీ ఈ వ్యాపారాన్ని అదుపు చేయలేకపోతున్నారు. వారికి పాన్ మసాలాలు అమ్ముకునేందుకు ఇచ్చిన లైసెన్సును చూపించి వారిని మభ్యపెడుతున్నారు.ఈ తల నొప్పి మాకెందుకులేని పోలీసులు,వారిని పట్టుకుం టే ఏమో అన్న విధంగా విజిలెన్స్ అధికారులు సోద్యం చూస్తున్నారు. పులివెందుల పట్టణంలో కురుకురే అంగళ్లలో ఈ వ్యాపారం యధేచ్ఛగా సాగుతోంది. కొందరు వ్యాపారులు తమ ఇళ్లనే స్థావరాలుగా మార్చుకొని వ్యాపారం చేస్తున్నారు. ప్రజల అలవాటునే ఆసరాగా చేసుకొని ధరలను అధికం చేసి అందినకాడికి దండుకుంటున్నారు. ఈ గుట్కాలు పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు వాటికి బానిసై ఎంత రేటు పెడితే ఎంత రేటు పెట్టి కొను గోలు చేస్తున్నారు. పిల్లల ఆరోగ్యం ఎక్కడ దెబ్బ తిని పోతాయి తల్లిదండ్రులు వాపోతున్నారు. వాస్తవానికి ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని 2013 జనవరి 9 నుంచి ప్రభుత్వం గుట్కా, పొగాకు ఉత్పత్తుల పై నిషేధం విధించింది. గుట్కాలు విక్రయించడం చట్టరీత్యానేరం. వీటి వినియోగం ద్వారా గొంతు క్యాన్సర్ బారిన పడు తుండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ నిషేధం ఎక్కడా కనిపించడం లేదు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బహిరంగంగా విక్ర యాలు కొనసాగుతున్నాయి. కానీ ఇవేమీ అధికారులకు కనిపించకపోవడం బాధాకరం. గతాలలో ప్రభుత్వాలు



గుట్కా నిషేధాన్ని అమలు చేసే బాధ్యతను మూడుశాఖలకు అప్పగించింది. రెవెన్యూ, పోలీసు, ఆహార తనిఖీ అధికారులు సంయుక్తంగా గుట్కా విక్రయాలను అడ్డుకోవాల్సి ఉంది. కానీ రెవెన్యూ, ఆహార తనిఖీ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్పా అరికట్టేందుకు చర్యలు తీసుకోవడం లేదు.రూ.5 రూపాయల ధర ఉండే గుట్కాను రూ10 నుండి 20రూపాయలకు విక్రయి స్తున్నారు.20 రూపాయలకు విక్రయించాల్సిన పొగాకు ప్యాకెట్ను రూ.30రూపాయలు అమ్మి తున్నారు.యువత మత్తుకు బానిసై చెడు మార్గం లో నడుస్తున్నారు. రాబోయే 20 సంవత్సరాలలో యువత జీవితాలు ప్రశ్నార్థకంగా మారే అవకాశం లేకపోలేదు. యువత గుట్కా, గుడంబా, వైపు యువత అకర్షణకు గురవుతుంది. తాత్కాలిక ఆనందం కోసం యువత మత్తుకు బానిసలు అవుతున్నారు. దీంతో వారి జీవితాలు పాడైపోయే పరిస్థితి కనిపిస్తుంది. అయితే మత్తుపదార్థాల అక్రమవ్యాపారుల పని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. నిషేదించబడిన గుట్కా వ్యాపారం యథేచ్ఛగా నడుస్తోంది. దేశానికి వెన్ను ముకైన యువత పెడదారిన పడుతూ మత్తు మాయలోపడి వారి అమూల్య మైన జీవితాలను అర్ధాంతరంగా ముగించుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ గుట్కాలపై నిషేధం ఉందా లేదా అని ఉన్నతాధికారులకు తెలియజేస్తే క్లారిటీ ఇస్తే, అధికారులు గుట్కాలపై కొరడా ఝులిపించే అవకాశం ఉంటుంది అని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో ఘనంగా మహా కుంభ నివేదన

### భక్తులకుఅన్నదానం

ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోని తూర్పు ఆంజనేయ స్వామి దేవస్థానం సమీపంలో ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో మంగళవారం మహా కుంభ నివేదన కార్యక్రమాన్ని చైర్మన్ గూడూరు ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మఠం బసవరాజు, మఠం రుద్ర స్వామి లు తెల్లవారుజాము నుంచి స్వామివారికి అభిషేకాలు, అలంకరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పిండి వంటలతో చేసిన భోజనాన్ని స్వామివారికి ఎదురుగా రాసిగా పోసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం నైవేద్యం స్వీకరించగానే



భక్తులు ఒక్కసారిగా నైవేద్యం కోసం పోటీ పడ్డారు భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఈ మహా కుంభ నివేదన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి కాయ కర్పూరం సమర్పించే తీర్థప్రసాదాలు అందుకున్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను చేపట్టారు.

### ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మన్, వైకాపా నాయకులు

శ్రీ భద్రకాళి వీరభద్ర స్వామి ఆలయంలో మంగళవారం మహా కుంభ నివేదిక కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కిషోర్, కో ఆప్షన్ నెంబర్ చంద్రమౌళిలు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మహా కుంభ నివేదన గురించి వారికి వివరించారు. అనంతరం ఆలయ చైర్మన్ ప్రసాద్ వారికి దుశ్యాలువాతో ఘనంగా సత్కరించారు.

## పార్టీ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం

### పార్టీపదవులు పొందిన వారికి సన్మాన కార్యక్రమం

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యా లయం సమీపం లో వైకాపా పార్టీలో పదవులు పొందిన వారికి మంగళవారం ఇరు రాష్ట్రాల నూర్ భాషా సంఘం అధ్యక్షులు రసూల్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీడైరెక్టర్ గంగాధర్ రెడ్డి లు హాజరై పదవులు పొందిన జిల్లా ఉపాధ్యక్షుడు డి శశికాంత్ రెడ్డి, కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డిలను దుష్యాల్వాలతో, పూల హారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పదవులు పొందినవారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి ఈ పదవులు కట్ట పెట్టినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయకులకు కార్యకర్తలకు ఏ కష్టమొచ్చిన తోడుగా ఉంటామన్నారు. రాబోయే



రోజులు మళ్లీ మనమేనని, కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో గద్దెనెక్కి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. రాష్ట్ర ప్రజలు జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు మళ్లీ కావాలని కోరుకుంటు న్నారన్నారు. ఎంత కష్టకాలంలోనైనా పార్టీకి అండగా ఉంటామన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులను రసూల్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్ , మాజీ డైరెక్టర్ అంబక పల్లె నారాయణస్వామి, కౌన్సిలర్లు కోడి రమణ, పార్లపల్లి కిషోర్, కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, చంద్రమౌళి, నాగరాజు, కనక, చలపతి, కోళ్ల భాస్కర్, ఫైర్ రామకృష్ణ, తదితరు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాల బారిన పడరాదు - డిఎస్పీ పి.భావన

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

యువత మత్తు పదార్థాల బారిన పడరాదని డిఎస్పీ భావన సూచించారు. మంగళవారం మండలంలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకుయాంటి డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ యువతపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. యువత మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకోవద్దని, ప్రతి ఒక్కరూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, అంతేగాక చిన్న చిన్న పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, కూలీలు వీటికి అలవాటు పడి కుటుంబాలు కూడా చిన్నాభిన్నం అయ్యే పరిస్థితులు దాపరిస్తున్నాయన్నారు. తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా తమ పిల్లలు ఉన్నతమైన స్థాయిలో ఉంటారని కలలుగన్న వారి కలలను కల్లలుగా చేస్తున్నారని, మత్తు పదార్థాల సేవనం వల్ల మైండ్ తో పాటు, విచక్షణా శక్తిని కోల్పోతున్నారని, సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు, ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతూ సమాజం నుండి దూరమవుతున్నారన్నారు.పలువురు మత్తు పదార్థాలకు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాల్పడుతూ, మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.కళాశాల సమీప ప్రాంతాలలో కానీ చుట్టుపక్కల



ప్రాంతాలలో కానీ ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా కూడా ఉంచుతామన్నారు. పోలీసు యంత్రాంగం గంజాయి ఏ మూల విక్రయించినా దాడులు నిర్వహిస్తు, రూపుమాపేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని, గంజాయి ఎక్కడెక్కడ ఉందో వాటి మూలాలకు వెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి కేసులో విచారణ జరిపి కారకులైన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. సమాజాన్ని కాపాడాల్సిన యువత బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. ప్రాణాంతకమైన మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు 'నో' చెప్పి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొని తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేస్తూ ఉన్నతంగా ఎదగాలన్నారు. అనంతరం కళాశాల విద్యార్థిని విద్యార్థులతో తమ వంతు సామాజిక బాధ్యతగా మత్తు పదార్థాల నిర్మూలనకు సమష్టిగా కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు రూరల్ సి.ఐ బాలమద్దిలేటి, ఫ్యాక్షన్ జోన్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి, అధ్యాపకులు, ఇంజనీరింగ్ విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

పట్టణంలో ఎక్కడా పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని కమిషనర్ వి మల్లికార్జున సిబ్బంది కి సూచించారు. పట్టణ పర్యటనలో భాగంగా మంగళవారం స్థానిక బాలాజీ నగర్ 1 నందు మురికి నీరు బయటికి వస్తున్నందున స్థానిక ప్రజలు సమస్య తెలపగా అక్కడ పర్యటించి ఇందూ ట్రావెల్స్ వద్ద ఉన్న కాలువ యందు పేరుకుపోయిన సిల్ట్ ను పారిశుధ్య కార్మికులచే తొలగించి సమస్య పరిష్కారం కొరకు తగు ప్రణాళికలు రూపొందించవలసిందిగా సంబంధించిన ఇంజనీరింగ్ విభాగం



వారికి మరియు పారిశుధ్య విభాగం అధికారులకు ఆదేశించారు. పారిశుధ్య సిబ్బంది, సానిటరీ ఇన్స్పెక్టర్ ఎప్పటి కప్పుడు పట్టణంలో పారిశుధ్యం మెరుగుకు కృషి చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఎస్ దస్తగిరి, సానిటరీ ఇన్స్పెక్టర్ ఏం గోవింద్ రెడ్డి పాల్గొన్నారు.

# దండు మరిగమ్మ విగ్రహానికి చైర్మన్ 1.30 లక్షలు అందజేత

ప్రజా భూమి, లేపాక్షి



మండల పరిధిలోని రాజీవ్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయంలో ప్రతిష్ఠించనున్న దండు మరిగమ్మ మాత విగ్రహానికి లేపాక్షి వీర భద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చోళ సముద్రం కరణం రమానందన్ 1.30 లక్షల రూపాయలు చెక్కును కమిటీ సభ్యులకు అందజేశారు. రాజీవ్ కాలనీలో ఆలయ నిర్మాణ సమయంలో చైర్మన్ పనులను పరిశీలించారు. ఆరోజు అమ్మవారి విగ్రహానికి అవసరమైనంత మేర నిధులను సమకూరుస్తానని కాలనీవాసులకు చైర్మన్ మాట ఇచ్చారు. అందులో భాగంగా మంగళవారం రమానందన్ కమిటీ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధార్మిక కార్యక్రమాలకు ,ఆలయాల నిర్మాణాలకు ,దేవత విగ్రహాల ప్రతిష్టకు తమ చేతనయినంత సహాయ, సహకారాలను అందిస్తామన్నారు.

# వీర జవాన్ చంద్రశేఖర్ రెడ్డి కి ఘన నివాళులు

ప్రజా భూమి ,లేపాక్షి




మండల పరిధిలోని కోడిపల్లి గ్రామానికి చెందిన వీర జవాన్ చంద్రశేఖర్ రెడ్డి కి బంధువులు ,మిత్రులు, గ్రామస్తులు , పోలీసులు ఘనంగా నివాళులర్పించారు. 15 సంవత్సరాల క్రితం జార?ండ్ రాష్ట్ర అటవీ ప్రాంతంలో నక్సలైట్లు పేల్చిన బాంబులకు చంద్రశేఖర్ రెడ్డి వీర మరణం పొందారు. దీంతో చంద్రశేఖర్ రెడ్డి మిత్ర బృందం కోడి పల్లి లో వీర జవాన్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. వీర జవాన్ 15వ వర్ధంతిని పురస్కరించుకుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వీర జవాన్ చంద్రశేఖర్ రెడ్డి గత స్మృతులను మిత్రబృందం తలచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గంగాధర్, నాయకులు నాగరాజు, హరి, కానిస్టేబుల్ వెంకట్రాముడు లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# వీరభద్రాలయాన్ని సందర్శించిన పాట్నా హైకోర్టు మాజీ న్యాయమూర్తి

## - ఆలయంలోని శిల్ప, చిత్ర కళలు మహాద్భుతం

ప్రజా భూమి ,లేపాక్షి



శిల్ప, చిత్ర కళలకు నిలయమైన లేపాక్షి వీరభద్రాలయాన్ని పాట్నా హైకోర్టు మాజీ న్యాయమూర్తి వికాస్ జైన్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్ మాజీ న్యాయమూర్తి వికాస్ జైన్ కు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని శాసనాలు ,ఏడు పడగల నాగేంద్రుడు ,చవితి వినాయకుడు ,అసంపూర్తి కళ్యాణ మంటపం ,లతా మంటపం, నాట్యమంటపంలోని శిల్పాలు, తైల వర్ణ చిత్రాల చరిత్రను తెలుసుకున్నారు. పేలాడే స్తంభాన్ని చూచి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అనంతరం దుర్గాదేవి ,వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ న్యాయమూర్తి మాట్లాడుతూ, లేపాక్షి ఆలయంలోని శిల్పాలు చిత్రాలు మహాద్భుతం అన్నారు. ఇలాంటి శిల్ప చిత్ర కళలను తాను ఇంతవరకు చూడలేదని ఆశ్చర్యం వ్యక్తం అనంతరం ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో మాజీ న్యాయమూర్తి దంపతులకు జ్ఞాపికతో శేష వస్త్రాలతో సత్కరించారు. వీరి వెంట ఆలయ పాలనాధికారి నరసింహమూర్తి, తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఎస్సై నరేంద్ర, డిప్యూటీ తహసిల్దార్ కుమారస్వామి రెడ్డి తదితరులు ఉన్నారు.

# 380 మందికి అన్నదానం

## -ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




సద్గురు యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదానాన్ని మంగళవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల ఆకలి తీర్చేందుకు ప్రతిరోజు యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని దాతల సహకారంతో నిర్వహించడం అభినందనీయమన్నారు. దాతలు ఇలాంటి అన్నదాన కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించాలని ఆయన సూచించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ను సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 380 మందికి అన్నదానం నిర్వహించినట్లు నిర్వాహకులు రవిశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మంగేష్, మహేష్, రాజ్యలక్ష్మి మోహన్, అంజి, వెంకటరమణప్ప, గొల్లన్న, రామకృష్ణ, వరుణ్, బసప్ప పాల్గొన్నారు

# వేసవిలో నీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు

## -పైప్ లైన్లకు మరమ్మత్తులు :ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీర్ వేణుగోపాల్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండలంలో వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీర్ వేణుగోపాల్ తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం మండలంలోని తూమకుంట పంచాయతీలో పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న పైప్ లైన్లకు మరమ్మత్తులు చేయించారు. గ్రామంలోని మంచినీటి పథకం దెబ్బతినడంతో దానికి మరమ్మత్తు చేయించడంతోపాటు పైప్ లైన్ కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు సైతం నీటిని వృథా చేయకుండా అవసరమైన మేరకు మాత్రమే ఉపయోగించుకోవాలన్నారు. నీరు వృథా చేయకుండా ఆయా పంచాయతీల సర్పంచులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఏఈ కోరారు. మరమ్మత్తు పనులను ఏఈ తో పాటు సర్పంచ్ రత్నమ్మ, కార్యదర్శి తదితరులు పరిశీలించారు.

# పేట వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## -11న కళ్యాణోత్సవం, 12న బ్రాహ్మ రథోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలో ప్రసిద్ధిగాంచిన పేట వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రథాన్ని సింగర్ చౌక్ వరకు తీసుకువచ్చారు. 5న సుప్రభాత సేవ, విద్యుత్ దీపాలంకరణ, 6న అభిదేయ అభిషేకము, ప్రాకారోత్సవం హనుమద్వాహనం వంటి పూజలు నిర్వహించ నున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి తెలిపారు. అలాగే 7న తిరుమంజిన సేవ, సింహ వాహనం, 8వ తేదీన ప్రాకారోత్సవం, సహస్ర దీపాలంకరణ, 9వ తేదీన ప్రాకారోత్సవం అభిదేయక అభిషేకం, పదవ తేదీన గజవాహన నగరోత్సవం వంటి పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా 11వ తేదీన తిరుమంజన సేవ, దీపోత్సవం తో పాటు సాయంత్రం స్వామివారి కళ్యాణోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుంద న్నారు. 12వ తేదీన సుప్రభాత సేవ, ప్రాకారోత్సవం, శ్రీవారి బ్రహ్మరథోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు అలాగే 13వ తేదీన అశ్వవాహనం, పార్వేట ఉత్సవం, 14వ తేదీన ధ్వజారోహణం, ఉయ్యాలోత్సవం, 15వ తేదీన సుప్రభాత సేవ, శయనోత్సవం వంటి పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. మంగళవారం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్ తో పాటు టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప, రాయల్ గోపాల్, భగీరథ నవీన్ పలువురు వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిస్కారమే మనందరి అజెండా: గ్రామాల్లో ఎక్కడ త్రాగునీటి సమస్య రానీయ్యొద్దు

## ఆమడగూరు మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోదాం.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి,ఆమడగూరు:

ప్రజల సమస్యల పరిష్కారమే మనందరి అజెండా ఒక్కటేనని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన ఆమడగూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు .సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి మండల ప్రజలు డప్పు వాయిద్యాల మధ్య టపాసులు కాల్చి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, మండలంలోని ఏ గ్రామంలో కూడా త్రాగు నీటి సమస్య రాకుండా స్థానిక సర్పంచ్ లు ,సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్,రోడ్లు, డ్రైనేజీ పనుల్లో స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పార్టీలకతీతంగా ప్రజలకు అభివృద్ధి జరగాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అదే విధంగా ప్రజల సమస్యల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చిన వారిని వాటిని పరిష్కారం చూపకుండా అదే పనిగా త్రిప్పుకోవద్దని హెచ్చరించారు. పాఠశాలల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు నైట్ వాచ్ మెన్ల సమస్య పరిష్కరించాలని ఎంఈఓ జిలాన్ భాష కు సూచించారు. అమడ గూరు హైస్కూల్ కు ప్రహరీ గోడ మంజూరు చేయాలని సర్పంచ్ షబ్బీర్ ఎమ్మెల్యేను కోరారు. ప్రభుత్వ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వారికి అవసరమైన తగిన మందులు నిల్వ ఉంచుకోవాలని ఆమడుగూరు ఎస్సీ కాలనీలో చెత్త



కుప్పలు ఎక్కువగా ఉన్నాయని వాటిని తొలగించాలని ఎంపిటిసి అదేప్ప ,సర్పంచ్ షబ్బీర్ కోరారు .అదేవిధంగా రోడ్లపై ఎక్కడికక్కడ చికెన్ వ్యర్థాలు పడేయడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. చికెన్ వ్యర్థాలు ఎక్కడంటే ఎక్కడ పడకుండా చూడాలని మండల ఈవో ఆర్ డి నసిమాకు సూచించారు. మండలంలో ఇల్లు లేని పేదలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. మండలంలో రైతులకు ట్రాన్స్ఫార్మర్ల సమస్య ఉందని వాటిని పరిష్కరించాలని స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేని కోరారు. తక్షణం విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు తగినన్ని ఏర్పాటు చేయాలని విద్యుత్ ఏఈ చంద్రానాయక్ కు ఎమ్మెల్యే సూచించారు. రైతులకు విద్యుత్ సర్వీస్ కనెక్షన్లు కావాలని ఎక్కువ మంది కోరుతున్నారని అయితే విద్యుత్ కండక్టర్లు,కేబుల్ వైర్ల కొరత ఎక్కువగా ఉందని విద్యుత్ ఏ ఈ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వాటి పరిష్కారం కోసం ఒక అధికారులతో మాట్లాడి రైతులకు సకాలంలో అందజేసే విధంగా చూస్తానని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సబ్సిడీ పథకాలను రైతులకు అవగాహన కల్పించి వాటిని సద్విని చేసుకునే విధంగా అధికారులు సరైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు ఆదేశించారు. అమ్మడు మండల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలసిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులపై ఎంతో ఉందన్నారు. అమడగురు మండలంలో ఏపీఐఈసీ ద్వారా సేకరించిన 1100 ఎకరాల్లో పరిశ్రమలు తీసుకొచ్చి ఇక్కడ ఉన్న స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తన లక్ష్యమన్నారు అయితే అప్పట్లో భూమి సేకరించినప్పుడు 500 మంది రైతులకు ఇంకా ప్రభుత్వం నుంచి పరిహారం అందలేదని అర్బన్ ఫైనాన్స్ ఉపాధి కల్పన డైరెక్టర్ కాలే నాయక్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు .ఈ విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆమడ ఊరు మండలంలోని లోకోజీ పల్లి తుమ్మల, పూలకుంట్లపల్లి పంచాయతీల్లో చాలామంది రైతులు కొన్ని ఏళ్లుగా సాగు చేసుకున్నప్పటికీ వారికి పట్టాలు లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వచ్చే అసైన్మెంట్ కమిటీలో వారికి సాగు పట్టాలు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు అవసరమైతే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసి తీసుకెళ్లి ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి పట్టణ మౌలిక వసతుల కల్పన రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్ తహసిల్దార్ రామనాథరెడ్డి ఎంపీడీవో మునియప్ప వైద్యాధికారి అపర్ణ హౌసింగ్ ఏఈ రమేష్ ఈవోఆర్డి నసీమా బేగం ఐకెపి ఎపిఎం భారతి ఏపీవో అమరావతి, వ్యవసాయ అధికారి వెంకట్ రమణాచారి హార్టికల్చర్ అధికారి లావణ్య వెటర్నరీ అధికారి ధనుంజయ స్థానిక సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# శారీరక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరం

## -జిల్లా ఇమ్ము నైజేషన్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి

ప్రజాభూమి,హిందూపురం టౌన్



శారీరక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బలవర్ధకమైన ఆహారంతో పాటు సూక్ష్మ పోషకాలు శరీరాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. మంగళవారం పట్టణంలోని లక్ష్మీపురం పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణాంకాల ప్రకారం ప్రతి ముగ్గురు వ్యక్తులలో ఒకరు విటమిన్ ఏ, లేదా అయోడిన్ లేదా ఐరన్ లోపాలకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. పటిష్టమైన ఆహారం, సూక్ష్మపోషకాల గురించి ప్రజలలో అవగాహన కలిగించాలని సూచించారు. ఆరోగ్య%శీ% కాపాడుకోడానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు సులభంగా లభ్యమయ్యే పదార్థాల గురించి తెలియజేశారు. విటమిన్ ఏ క్యారెట్ తోబాటు పాల పదా ర్థాలలో విరివిగా లభ్యమౌతుందని, విటమిన్ డి సూర్యకాంతి, విటమిన్ ఈ విత్తనాలు, విటమిన్ కె సోయబీన్ లో లభ్యమవుతాయన్న విషయాన్ని తెలియజేయాలన్నారు. అలాగే కాల్షియమ్ ఎముకలు, నోటిలోని పళ్ళ ఎదుగుదల, పటిష్టతకు, అలాగే రోగనిరోధకశక్తిని పెంచే జింక్ గురించి ప్రతి సమావేశంలో గర్భవతులకు, తల్లీ బిడ్డలకు వివరించాలన్నారు. అనంతరం ఆర్ సి హెచ్ పోర్టల్ లో నమోదు, గతంలో నిర్వహించిన కార్యక్రమాల నివేదికలను పరిశీలించి అన్ని విభాగాలలో నూరుశాతం ప్రగతి ఉండవలసిందేనన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా, ఆరోగ్య కార్యకర్తలతో పాటు సీవో ముస్తఫా, ఫార్మసిస్ట్ శ్రీనివాసరెడ్డి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నాయకుడి మృతికి నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ దీపిక సంతాపం

ప్రజా భూమి ,లేపాక్షి



మండల పరిధిలోని నాయన పల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు నరసప్ప మృతికి హిందూపురం నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ దీపిక, లేపాక్షి మండల ఉపాధ్యక్షులు ఆంజనరెడ్డి, మండల కన్వీనర్ నిసార్ అహ్మదులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. నరసప్ప అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే వారు నాయన పల్లి చేరుకుని నరసప్ప భౌతిక కాయానికి పుష్పగుచ్చాలను వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, మృతుడు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. ఆయన లేని లోటును తీర్చలేరన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రామాంజనేయులు, బషీర్, రామకృష్ణారెడ్డి, భాస్కర్ రెడ్డి, తిప్పన్న,ఆన్సర్, చాంద్ ,షేక్ బాబా, తంజీర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోషణ వాటికలుగా అంగన్వాడీ కేంద్రాలు

## హిందూపురం ఐసిడిఎస్ పరిధిలో 16 అంగన్వాడీ కేంద్రాలు ఎంపిక. సిడిపిఓ శాంతి.

ప్రజా భూమి ,లేపాక్షి



భవిష్యత్తులో అంగన్వాడీ కేంద్రాలను పోషణ వాటికలుగా తయారు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిడిపిఓ శాంతి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కంచి సముద్రం అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ వాటికను అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి సిడిపిఓ శాంతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే గర్భవతులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహార విలువలు కలిగిన ఆకుకూరలు కాయగూరలు పోషణ వాటికలో ఉత్పత్తి చేసి వారికి అందించాల్సిన బాధ్యతను కూడా కార్యకర్తలకు అప్పగించామన్నారు. పోషణ వాటికలుగా ఎంపికైన అంగన్వాడి కేంద్రాలకు పోషకాహారాలు ఉత్పత్తి చేసేందుకు పదివేల రూపాయలను కార్యకర్తకు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. హిందూపురం ఐసిడిఎస్ పరిధిలో 16 అంగన్వాడీ కేంద్రాలను పోషణ బాటికలుగా ఎంపిక చేసామన్నారు. అందులో లేపాక్షి మండలంలో 13, చిలమత్తూరు మండల మండలానికి రెండు, హిందూపురం మండలానికి ఒకటి మంజూరయిందన్నారు. పోషణ వాటికల్లో సేంద్రీయ ఎరువులతో పోషకాహార విలువలు గల ఆకుకూరలు కాయగూరలు పండించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలను ఆరోగ్య రక్షక కేంద్రాలుగా కూడా తీర్చిదిద్దేందుకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఒక ప్రణాళికను ఏర్పాటు చేయడం జరిగిందని సిడిపివో శాంతి తెలిపారు

# క్యాన్సర్ నివారణలో ముందస్తు జాగ్రత్తలే కీలకం

## -యన్.యస్.పి.ఆర్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




క్యాన్సర్ నివారణలో ముందస్తు జాగ్రత్తలు పాటించడమే అత్యంత కీలకమని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. వెంకటేశులు పేర్కొన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక యన్.యస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం, రెడ్ రిబ్బన్ క్లబ్, జంతు శాస్త్ర విభాగపు సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా, ఆరోగ్య సమాజాన్ని నిర్మిస్తూ, సంపూర్ణ ఆరోగ్యానికి తోడ్పడే అంశాలపై గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యతను తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకం, డ్రగ్స్, హాని కలిగించే పొగాకు ఉత్పత్తుల వినియోగంలో సామాన్యులకి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. భోజప్ప, యన్ సి సి ఆఫీసర్ డా. సరస్వతి, యన్ యస్ యస్ ప్రోగ్రాం అధికారిఎస్. రంగనాయకులు, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ అమరేష్, సీనియర్ అసిస్టెంట్ బి. నరసింహులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రెడ్ రిబ్బన్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. తదనంతరం క్యాన్సర్ పై అవగాహన సదస్సులో పాలుపంచుకుంటామంటూ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677